ప్రజాశక్తి

శనివారం 18 అక్టోబర్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విజయవాడలో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మహిళా సంఘాల నేతలు, విద్యార్థినీ విద్యార్థులు

డ్రగ్స్ భూతం దిష్టిబొమ్మ దహనం

ఆధునిక నరకాసుల నుండి రక్షించుకోవాలని పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ : డ్రగ్స్ భూతం అంతం కావాలని, దుష్టశక్తుల అంతం కోసం అందరం ఐక్యం కావాలని డిమాండ్ చేస్తూ పలు మహిళా సంఘాల ఆధ్వర్యాన శుక్రవారం విజయవాడ ఈట్‌స్ట్రీట్ వద్ద డ్రగ్స్ భూతం దిష్టిబొమ్మను దహనం చేశారు. నగరంలోని 11 మహిళా సంస్థల నేతృత్వంలో వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు మాదక ద్రవ్యాలు, లింగ వివక్షపై ప్ల కార్డులు ప్రదర్శించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంబివికె బాధ్యులు కె.స్వరూపరాణి మాట్లాడుతూ డబ్బు సంపాదనే లక్ష్యంగా డ్రగ్స్ మాఫియా యువత భవితను ఛిద్రం చేస్తోందన్నారు. మాదకద్రవ్యాలను ప్రోత్సహించడంతో యువత భవిష్యత్తు అంధకారమవుతోందన్నారు. మాదక ద్రవ్యాల నుండి యువత బయటకు రావాలని సూచించారు. ఆధునిక నరకాసురులను ఎదుర్కోవడానికి, వారి నుండి సమాజాన్ని రక్షించుకోవడానికి, మనల్ని మనం రక్షించుకునేదానిలో భాగంగా దుష్ట శిక్షణ కోసం నవయుగ మహిళలు చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రముఖ రచయిత్రి వేమూరి సత్యవతి మాట్లాడుతూ ఇప్పటి వరకు మెట్రోపాలిటన్ నగరాలకే పరిమితమైన డ్రగ్స్ వ్యాపారం గ్రామాలు, పట్టణాలు యూనివర్సిటీలు, కాలేజీలు చివరికి ప్రాథమిక పాఠశాలల వరకూ విస్తరించిందని ఆందోళన వ్యక్తం చేశారు. చాక్లెట్‌లు, సిగిరెట్లు, ఫ్యాకెట్ల రూపంలో సరఫరా అవుతోందన్నారు. ఈ డ్రగ్స్ భూతాన్ని అంతం చేయాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. డ్రగ్స్ వ్యతిరేకంగా నలంద కళాశాల విద్యార్థులు వేసిన వీధి నాటిక అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంబివికె బాధ్యులు పి.విజయ, కె.గీత, ఒ.పావని, ఎన్.గాయత్రి, సేఫ్ బాధ్యులు ఎస్.అనీష్, రత్నకుమారి, ఎం. శేషారత్నం, శాంతి రెడ్డి, తరుణీతరంగాలు బాధ్యులు వి.సత్యవతి, భారత మహిళా మండలి బాధ్యులు ఉషా రాజా, ఫోరం ఫర్ ఆర్టిస్టు బాధ్యులు ఎ.సంధ్యారాణి, స్వాతి పూర్ణిమ, స్పహాప్తి ఆర్గనైజేషన్ బాధ్యులు ఎ.భారతిదేవి, డి. పద్మ, ఇన్నర్ వీల్ బాధ్యులు సన్ షైన్ బబితాజైన్, శ్రీ కష్ణ సుజాత వన్ ఎర్త్ వన్ లైఫ్ బాధ్యులు ఇ. లీలా కుమారి, నిర్భయ మహిళా మండలి బాధ్యులు ఎ. రత్నలక్ష్మీ పాల్గొన్నారు.

'రాపిడో' వల... ఆటో కార్మికులు విలవిల...

● స్త్రీ శక్తి తర్వాత యాప్ సర్వీసులో తక్కువ ధరకే రైడ్లు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కార్పొరేట్ కంపెనీలు చిన్న వ్యాపారులను, స్వయం ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తున్నాయి. డీ మార్టు, రిలయన్స్ మార్టు దెబ్బకు మచిలీపట్నంలో పలువురు చిరు వ్యాపారులు తమ పచారి, ఫ్యాన్సీ వ్యాపారాన్ని మూసుకోవాల్సి వచ్చింది. తాజాగా ఆటో ప్రయాణీకులకు 'రాపిడో' యాప్ వల విసిరింది. యాప్‌లో బుక్ చేసుకున్నవారికి చౌక రైడ్‌లు అందిస్తూ ప్రయాణీకులను ఆకర్షిస్తోంది. మూడు నెలల వ్యవధిలోనే ప్రాచుర్యం పొందింది. దీని సర్వీసుల దెబ్బకు కిరాయిలు తుడుచుపెట్టుకుపోయాయని పలువురు ఆటో స్టాండ్ కార్మికులు, కష్టానికి తగిన ఫలితం రావడం లేదని రాపిడో యాప్ కనెక్టయిని కార్మికులు వాపోతున్నారు.

జిల్లా కేంద్రం మచిలీపట్నం నగరపాలక సంస్థలో 1974 మంది ఆటోలు తోలుకుంటూ స్వయం ఉపాధి పొందుతున్నారు. జిల్లా కలెక్టరేట్, జిల్లా ఆసుపత్రి, రైల్వేస్టేషన్, బస్టాండ్, కోనేరు సెంటర్, కృష్ణా యూనివర్శిటీ, నేషనల్ కాలేజీ, హిందూ కాలేజీ తదితర ప్రాంతాలతోపాటు స్థానిక కాలనీలకు ఆటోవాలాలు రోజువారీగా 30 వేల నుంచి 35 వేల మంది ప్రయాణీకులను చేరవేస్తుంటారు. ఈ ఏడాది ఆగస్టులో ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం (మహిళలకు ఉచిత బస్సు) ప్రవేశపెట్టిన తర్వాత నగరపాలక సంస్థలో ఆటోవాలాలపైన కొంత మేర ప్రభావం పడింది. మచిలీపట్నం – చల్లపల్లి, విజయవాడ – పెడన రూట్లలో మహిళా ప్రయాణీకులు ఆర్‌టిసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. దీంతో ఆటో స్టాండ్‌లో కార్మికునికి రోజువారీ కిరాయిల ద్వారా వచ్చే ఆదాయం రూ.1000 నుంచి రూ.800లకు పడిపోయింది. అంటే రూ.200 వరకు తగ్గింది. ఆయిల్ ఖర్చులు పోను ఆటో కార్మికుడు సుమారు రూ.500 వరకు ఇంటికి తీసుకెళ్లేవాడు. అయితే స్త్రీ శక్తి ప్రవేశపెట్టడానికి కొన్ని రోజుల ముందు మచిలీపట్నంలోకి రాపిడో యాప్ ప్రవేశించింది. తొలుత యాప్ సర్వీసుల్లో ఆటో స్టాండ్‌లతో సంబంధం లేని 96 మంది ఆటో కార్మికులు చేరారు. నగరంలో నాలుగు కిలోమీటర్ల దూరానికి ముగ్గురు ప్రయాణీకులను చేరవేయడానికి స్టాండ్ నుంచి ఆటో కార్మికులు రూ.60 తీసుకుంటారు. రాత్రి 10 దాటిన తర్వాత 100 తీసుకుంటారు. అయితే రాపిడో ఈ ఛార్జీని రూ.44కు తగ్గించింది. రాత్రి పదిన్నర దాటిన తర్వాత రూ.66 ఛార్జి చేస్తోంది. ఇదే ఛార్జీకి ప్రయాణీకుడు బుకింగ్ చేసుకున్న లొకేషన్‌కు వాహనాన్ని పంపి గమ్యస్థానానికి చేర్చే వెసులుబాటు కల్పించింది. దీంతో రోజువారీ రాపిడో బుకింగ్‌లు పెరిగిపోయాయి. అయితే ఛార్జీలు తగ్గించడంతో కష్టానికి తగిన ఫలితం ఉండటం లేదని రాపిడోకు కనెక్టయిన కార్మికులు వాపోతున్నారు. మరోపక్క స్టాండ్‌లోని కార్మికులకు కూడా కిరాయిలు తగ్గిపోయాయి. ఈ నేపథ్యంలో ఆటోస్టాండ్‌లోని ఆటోవాలాలు కూడా రాపిడోలో చేరక తప్పని పరిస్థితి ఏర్పడింది. మొత్తంగా ఇటీవల కాలంలో 610 మంది రాపిడ్ సర్వీసుల్లో చేరారు. ప్రస్తుతం యాప్ సర్వీసులకు ఆటో కార్మికుల నుంచి రాపిడో ఎటువంటి ఛార్జీ తీసుకోవడం లేదు. మార్కెట్‌పై పట్టు సాధించిన తర్వాత రోజువారీ ఒక్కో కార్మికుడు యాప్ సర్వీసుకు రూ.25 వరకు చార్జి చేస్తుందని తెలుస్తోంది. రాపిడో సర్వీసులు పెరిగిపోవడంతో స్టాండ్లలో ఆటో కార్మికులకు రోజువారీ కుటుంబ పోషణకు ఆదాయం రావడం లేదు. దీంతో ఇటీవల రైల్వేస్టేషన్ స్టాండ్‌లోని కార్మికులు రాపిడో రైడ్‌కు వచ్చిన వాహనాలను అడ్డుకున్నారు. రైడ్‌ను రద్దు చేయించారు. రాపిడో వచ్చి పొట్టకొడుతోందని స్టాండ్ కార్మికులు వాపోతున్నారు.

స్టాండ్‌లో కిరాయిలు దొరకడం లేదు

రజాహుసేన్, చింతచెట్టు సెంటర్ ఆటో స్టాండ్, మచిలీపట్నం

రాపిడో రాక ముందు స్టాండ్‌లో రోజువారీ సగటున రూ.1,000 కిరాయిలు తోలా. ఆయిల్, అరుగుదల, రిపేర్ ఖర్చులు పోను రూ.500 ఇంటికి తీసుకెళ్లా. రాపిడో సర్వీసు ధరలు తగ్గించింది. మచిలీపట్నంలో ఎక్కడికి వెళ్లాలన్నా ముగ్గురికి రూ.44 నుంచి రూ.50 వరకు తీసుకుంటున్నారు. స్టాండ్‌లో కిరాయిలు సగానికి సగం రూ.500కు పడిపోయాయి. ఆయిల్ ఖర్చులు పోను రోజువారీ రూ.250 ఇంటికి తీసుకెళ్లడమే గగనంగా మారింది.

రాపిడో రైడ్ కార్డు పెంచాలని కోరాం

షేక్ బాజీ, ఆటో వర్కర్స్ యూనియన్ కృష్ణాజిల్లా అధ్యక్షులు, మచిలీపట్నం

స్టాండ్‌లో రోజువారీ కిరాయిలు ఉండటం లేదు. టౌన్ సర్వీసు కలవడం లేదు. రాపిడ్ యాప్‌లో చేరా. టౌన్ సర్వీసు మీద రాపిడో కొంత మెరుగ్గా ఉంది. చౌక రైడ్‌లతో గిట్టుబాటు కావడంలేదు. రూ.75కి తొమ్మిది కిలో మీటర్లు వెళ్లాల్సి వస్తోంది. రానుపోను 18 కిలో మీటర్ల దూరం అవుతోంది. సిఎన్‌జికి రూ.50 ఖర్చవుతోంది. దీంతో రూ.25 మాత్రమే వస్తోంది. 13 కిలో మీటర్లు బీచ్ డ్రాపింగ్‌కు స్టాండ్‌లో రూ.400 తీసుకుంటారు. రాపిడోలో కేవలం రూ.200 ఇస్తున్నారు. ఇది గిట్టుబాటు కావడంలేదు. ఈ పరిస్థితుల్లో కనీస రైడ్ కార్డును రూ.50కు ఇవ్వాలని రాపిడో యాజమాన్యాన్ని కోరాం.

దుర్గమ్మను దర్శించుకున్న తమిళనాడు గవర్నర్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి కుటుంబంతో సహా శుక్రవారం విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ బొర్రా రాధాకష్ణ, ఈవో వీకే శీనా నాయక్, వేద పండితులు, అర్చకులు, ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనం పలికారు. గవర్నర్‌కు ఇఒ, చైర్మన్ దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం అందించారు. అనంతరం మహా మండపం 6వ అంతస్తులో జరిగిన దాతల సమావేశంలో గవర్నర్ పాల్గొని దుర్గమ్మ అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు బడేటి ధర్మారావు, వి.శంకర బాబు, రాఘవ రాజు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ బంగారు ఆభరణాలు అందిస్తున్న దాతలు

దుర్గమ్మ చిత్రపటం అందుకుంటున్న తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి దంపతులు

దుర్గమ్మకు బంగారు ఆభరణాలు సమర్పణ

కనక దుర్గమ్మకు శుక్రవారం దాతలు ఆభరణాలు సమర్పించారు. మంగళవారం రాత్రి 531 గ్రాముల విశేష వజ్రాభరణాలు సమర్పించారు. బంగారంతో చేయించి వజ్రాలు పొదిగిన సూర్యుడు, చంద్రుడు, ముక్కు పుడక, బులాకీ, బొట్టు, సూత్రాలు, గొలుసు ఆభరణాలను దాతల నుండి ఆలయ చైర్మన్ బొర్రా రాధాకష్ణ, ఈవో శీనానాయక్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ సతీమణి లక్ష్మి రవి, గోకరాజు గంగరాజు, కనుమూరి బాపిరాజు, కీర్తిలాల్ కాళిదాస్ జ్యుయలరీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ పాల్గొన్నారు.

ఎసిబి వలలో కమర్షియల్ టాక్స్ అధికారి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : లంచం తీసుకుంటూ గవర్నర్ పేట డివిజన్ కమర్షియల్ టాక్స్ అధికారి కొండపల్లి శ్రీనివాస రావు అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. విజయవాడ వన్‌టౌన్ సుబ్బారామయ్య వీధి జెండా చెట్టు సెంటర్‌లో అవని ట్రాన్స్‌పోర్ట్ వద్ద సరుకు వెళుతుండగా వెళ్తున్న వాహనాన్ని ఆపి బిల్లులు చూపించాలని శ్రీనివాస్ డిమాండ్ చేసినట్లు తెలిసింది. బిల్లులు చూపిస్తే ఆ బిల్లులు చింపేసి వాళ్ళని 40 వేలు ఇవ్వాలంటూ డిమాండ్ చేసినట్లు తెలిసింది. దిక్కుతోచని స్థితిలో యజమాని జోగారావు చివరకు రూ.16 వేలు డబ్బులు ఇస్తుండగా ఎసిబి డిఎస్‌పి ప్రసాదరావు ఆధ్వర్యంలో దాడి చేసి పట్టుకన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జిఎస్‌టి 2.0తో తగ్గిన క్రీడా సామాగ్రి ధరలు

కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : జిఎస్‌టి 2.0 సంస్కరణలతో క్రీడా సామగ్రి, ఆట బొమ్మలు మరింత చౌకగా లభ్యమవుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సూపర్ జీఎస్‌టీ – సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానం వద్ద ప్రత్యేక ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, జీఎస్‌టీ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జీఎస్‌టీ సంస్కరణలతో ఎంఎస్‌ఎంఈలు కూడా క్రీడా పరికరాల తయారీ విభాగంలో పెట్టుబడులు పెట్టే అవకాశముందన్నారు. దేశీయ తయారీ దారులకు ప్రోత్సాహం లభిస్తోందన్నారు. జీఎస్‌టీ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ క్రికెట్ బ్యాటులు, బాల్స్, క్రీడా దుస్తులు, బ్యాడ్మింటన్ రాకెట్, బ్యాటరీ రహిత బొమ్మలు తదితరాలపై జీఎస్టీ తగ్గిందన్నారు. ఈకార్యక్రమంలో డీఎస్‌డీవో ఎస్‌ఏ అజీజ్, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో కలిసి ఫుడ్‌బాల్ ఆడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ఎకెటిపిఎంలో స్టడీ మెటీరియల్ పంపిణీ

విజయవాడ : సత్యనారాయణపురంలోని ఎకెటిపిఎం ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసన మండలి సభ్యులు కేఎస్ లక్ష్మణ్ రావు రూపొందించిన ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం 8వ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ నాయకులు డాక్టర్ మామిడి శ్రీనివాసరావు సహకారంతో హెచ్ఎం షేక్ ఉమర్ అలీ వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మాస్టర్ మస్తాన్ రావు, వీర వెంకటేశ్వరరావు, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

30 కేసుల్లో జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : మొబైల్ కోర్టులో 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలి లెనిన్ బాబు శుక్రవారం పటమటలోని సర్కిల్-3 కార్యాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 30 కేసులపై విచారణ జరిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.9540 జరిమానా విధించారు. ఈకార్యక్రమంలో ఏఎంఓహెచ్ 3 డాక్టర్ గోపాల్ నాయక్, శానిటరీ సూపర్వైజర్లు బాలాజీ శ్రీనివాస మూర్తి పాల్గొన్నారు.

23 నుంచి సినీ గాన కళా వైభవం

విజయవాడ : తెలుగు సినిమాకు 93 ఏళ్లు నిండిన సందర్భంగా గాంధీనగర్ కౌతా పూర్ణానంద కళావేదికపై ఈనెల 23 నుండి 29వ తేదీ వరకు వారం రోజులపాటు "తెలుగు సినీ గాన కళా వైభవం" నిర్వహించనున్నారు. తెలుగు సినిమా స్వర్ణ యుగ చరిత్రలో ఎంతో అపురూపమైన అద్భుత చిత్రాల నుండి ఎంపిక చేసిన సూపర్ హిట్ సాంగ్స్‌ను ప్రముఖ ప్రొఫెషనల్, ఔత్సాహిక గాయనీ గాయకులచే పాడించనున్నట్లు నిర్వాహక భాగస్వాములు సీహెచ్.చిట్టిబాబు, డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి శుక్రవారం 'ప్రజాశక్తి'కి తెలిపారు. 23న తెలుగు కళావాహిని, 24న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంస్కృతిక సామాజిక సేవా సంఘం, 25న సుషీల్ మీడియా, 26న మధువణి (గుంటూరు), 27న టిల్లూస్ ఇందిరా ఈవెంట్స్, 28న జేఎన్ఎస్ సరాగాలు సాంస్కృతిక సేవా సంస్థ, 29న మహానటి సావిత్రి కళా పీఠం సంస్థల ఆధ్వర్యంలో 'గాన కళా వైభవం' జరగనుంది.

దోమల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ : దేవినేని గాంధీపురం, శాంతి నగర్ ప్రాంతాల్లో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు విఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బయోలజీస్ట్ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

CHANGE OF NAME

I, **AYYAPU KRISHNA SRI VARSHA**, W/o **PURANAM VENKATESH**, R/o P.No. 294, D.No.16-142, Narayanapuram Colony, Poranki, Vijayawada, Krishna District, 521137. have changed my name from **PURANAM KRISHNA SRI VARSHA** (Old name) to **AYYAPU KRISHNA SRI VARSHA** (New name). Hence after all my documents and correspondence will continue with my new name **AYYAPU KRISHNA SRI VARSHA.**

అలరించిన ఇందిరా సినీ సంగీత విభావరి

విజయవాడ : గాంధీనగర్ ఆశిష్ స్టూడియోలో శుక్రవారం రాత్రి "ఇందిరా ఈవెంట్స్" సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సినీ సంగీత విభావరి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. సంస్థ ప్రధాన నిర్వహకులు, ప్రముఖ గాయక దంపతులు విశ్వనాథ్ – సీతాదేవి నేతత్వంలో.. ప్రముఖ గాయకుడు బాలాజీ కుమార్ సహకారంతో జరిగిన ఈ సంగీత విభావరిలో ఇంకా సువర్ణ లక్ష్మి, శ్రీనివాస్, రహీమా, నాగభూషణం తదితర గాయనీ గాయకులు పలు చిత్రాల్లోని పాటలతో ప్రేక్షకుల మెప్పు పొందారు. కార్యక్రమంలో భాగంగా... హెల్మెట్ ధారణ వల్ల ప్రయోజనాలపై– బాలాజీ కుమార్ సంక్షిప్త ప్రసంగం ఎంతో ఉపయుక్తంగా ఆలోచింపజేసింది. ఈ ప్రసంగపాఠాన్ని పోలీసు అధికారులకు సైతం పంపించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. గాయకుడు మేకల సుధాకర్ ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. గాంధీనగర్ ఆశిష్ స్టూడియోలో సినీ సంగీత విభావరి ఆహ్లాదంగా జరిగింది. స్వప్న బహుభాషా సంగీత లహరి (బాజీ ఛానల్ పార్లర్) వారు ఏంజెల్ –1 పేరిట నిర్వహించిన హిందీ, తెలుగు సినీ పాటల కచేరి ప్రేక్షకులను అలరించింది. ప్రముఖ గాయకుడు షేక్ బాజీ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన కచేరీలో బాలాజీ, సీతాదేవి, నాగభూషణం, విశ్వనాథ్, చంద్రశేఖర్, గౌస్ తదితరులు పలు చిత్రాల్లోని పాటలు శ్రావ్యంగా ఆలపించి ప్రేక్షకుల్ని మెప్పించారు.

ఉత్సవాల విజయవంతానికి సహకరించండి

జి.వి.పూర్ణచందుకు కమిటీ విజ్ఞప్తి

విజయవాడ : ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సహకారంతో మల్లెతీగ సాహిత్యసేవా సంస్థ నిర్వహణలో నవంబరు 22, 23 తేదీల్లో విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగే 'జాతీయ సాంస్కృతిక ఉత్సవాల విజయవంతానికి సహకరించాలని శుక్రవారం విజయవాడలో ప్రపంచ రచయితల సంఘం కార్యదర్శి, శతాధిక గ్రంథకర్త డాక్టర్ జి.వి.పూర్ణచందుని ఉత్సవాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కలిమిశ్రీ కలిశారు. విజయవాడలో సాహిత్యం, సంస్కృతి, కళలు మరింతగా పరిఢవిల్లజేసేందుకు తలపెట్టిన రెండు రోజుల సాంస్కృతిక మహాయజ్ఞంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. సీనియర్ జర్నలిస్ట్ డి.స్వాతి, ఉత్సవాల కమిటీ బాధ్యులు చొప్పా రాఘవేంద్రశేఖర్, పి.చిదంబరం, వై.డి.ఆనంద్ పాల్గొన్నారు.

ఓంకార్‌కు పలువురు నివాళి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఎంసిపిఐయు వ్యవస్థాపకులు మద్దికాయల ఓంకార్ 17వ వర్ధంతి శుక్రవారం వన్‌టౌన్ పంజా సెంటర్లో జరిగింది. ఓంకార్ చిత్ర పటానికి పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్‌కె.ఖాదర్ బాషా, జిల్లా కార్యదర్శి ఎస్‌డి.సలీం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఖాదర్ బాషా మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) మండలం ఏపూరి గ్రామంలో జన్మించిన ఓంకార్ 1972 నుండి 1994వరకు వరంగల్ జిల్లా నర్సంపేట ఎంఎల్‌ఎగా ఉన్నారని తెలిపారు. వర్గ వ్యవస్థలో భాగమే కులవ్యవస్థ అని చాటి చెప్పారని అన్నారు. లాల్ నీల్ ఐక్యతకు, బహుజనుల రాజ్యాధికారం కోసం, సామాజిక న్యాయం కోసం పాటుపడ్డారని కొనియాడారు. ఇబ్రహీంపట్నం కొండపల్లిలోని ఎంసిపిఐ కార్యాలయంలో ఓంకార్ వర్ధంతి జరిగింది. కలకోటి బసవయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మర్రెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి గొల్లపూడి ప్రసాద్ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విజయవాడ : జెఎన్ఎన్‌యుఆర్ఎం, 11 కెవి వాంబేకాలనీ ఫీడర్ మర్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ విజయవాడ పట్టణ కార్యనిర్వాహక ఇంజినీరు పి.రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. జెఎన్ఎన్‌యుఆర్ఎం అపార్ట్‌మెంట్స్, వాంబేకాలనీ ఎ నుండి జి బ్లాక్ వరకు, డిస్నీలాండ్, లెనిన్ సెంటర్, గంగానమ్మ టెంపుల్ ఏరియా పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా కోర్ట్ మరియు మోటార్ ఆక్సిడెంట్ క్లెయిమ్ ట్రిబునల్ కర్నూలు, అట్ ఆదోని

IA.No.408/2025 in M.V.O.P. NO.10/2024.

Between:
వట్టికుంట మంజుల అండ్ 2 అదర్స్. ...పిటిషనర్స్
V/s
ఈట్ రెడ్డి సురేంద్రనాథ్ రెడ్డి @ సురేంద్ర రెడ్డి. ...రెస్పాండెంట్

To
శ్రీ షేక్ హస్సన్ బాష S/o. సలిహ, ముస్లిం, మేజర్, R/o. డోర్ No.8-14-55/2, WYNCH పేట, విజయవాడ సిటి, కృష్ణ డిస్ట్రిక్ట్,

నోటీసు

పై తెలిపిన వాదులు ఆదోని రెండోవ అదనపు డిస్ట్రిక్ట్ జడ్జ్ కోర్ట్ కర్నూలు, ఆదోనిలో వాది మరియు వారి కుమార్తెలు పై తెలిపిన ప్రతివాది మోటార్ యాక్సిడెంట్ లో మొదటి వాది అయిన భర్తగారు V.గోవిందరాజులు, తేది: 05.10.2015లో రోడ్డు యాక్సిడెంట్ లో చనిపోయినాడు, ఆ నష్ట పరిహారం కోసం పై తెలిపిన కోర్ట్ నందు దావా ధాఖలు చేసినారు. కేసు వేసిన సమయంలో టు వీలర్ వెహికల్ ఓనర్ అయిన పై తెలిపిన షేక్ హస్సన్ బాష S/o. సలిహ, బేయరింగ్ వెహికల్ నెంబర్: AP16AW3167, రెండోవ ప్రతివాదిగా కేసులో చేర్చలేదు. కావున ఇప్పుడు వాదులు కేసులో చేర్చడానికి ఆర్డర్-1, రూల్-10, పిటిషన్ ధాఖలు చేసియున్నారు.

కావున కోర్ట్ వారి ఉత్తర్వులు మేరకు నోటీసును ఆర్డర్-1, రూల్-10 అర్జీ పై ఈ ప్రకటన మూలకముగా తెలియజేయడం అయినది. నిన్ను రెండోవ ప్రతివాదిగా చేర్చడానికి వేసిన పై అర్జీ పై మీకు ఏవైనా అభ్యంతరములు ఉన్నచో నీవుకానీ నీ తరపున వకీలు ద్వారా కాని వాయిదా తేది:30.10.2025 సమయము 10:30 గంటలను హాజరై పై తెలిపిన కేసు నందు రెండోవ ప్రతివాదిగా చేర్చుటకు కోర్ట్ లో కౌంటర్ ధాఖలు చేయగలరు, లేని పక్షములో పరోక్షముగా శ్రీ కోర్ట్ వారు తీర్మానించబడును.

(ఇట్లు కోర్ట్ ఉత్తర్వుల మేరకు)

K. **విజయ భాస్కర్ రెడ్డి,**
అడ్వొకటే, ఆదోని,
Cell నెంబర్ : 9885764896
వాది తరపున న్యాయవాది

ప్రకటన
మహారాజశ్రీ గన్నవరం సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో (ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, గుడివాడ)

E.P. No. 10/2024 in O.S. No. 225/2016

బిట్వీన్ :
పులవర్తి సుబ్బలక్ష్మి, W/o. నిర్మలదాస్, గృహిణి, 50 సం॥లు, R/o దొడ్డనపూడి, కాళ్ళ మండలం, పశ్చిమగోదావరి జిల్లా. .... డిక్రీ హోల్డర్
అండ్
తాడంకి రవి S/o. లేటు రాఘవయ్య, 54 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 10-89, దుర్గాపురం, కేసరపల్లి శివారు, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా, గన్నవరం జెసిజె కోర్టు పరిధి ... జడ్జిమెంట్ డెట్టార్

పై నెంబరు ఇ.పి.లో డిక్రీహోల్డర్ జడ్జిమెంట్ డెట్టార్ మీద O.S. No. 225/2016 దావాలో డిక్రీ పొంది బాకీని రాబట్టుకొనుటకు ఇ.పి. షెడ్యూలు ఆస్తిని జప్తు కొరకు పై ఇ.పి. దాఖలు చేసివున్నది. సదరు ఇ.పి.ని డిక్రీ పొంది 2 సంవత్సరాలు దాటినందున Or 21 Rule 22 CPC నోటీసు అమలు నిమిత్తం జెడిఆర్‌కి కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను ఎన్నిసార్లు బేటాలు కట్టిననూ తాను తీసుకోనందున అమలు జరగలేదు. అందువలన కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ద్వారా జెడిఆర్ అయిన తాడంకి రవికి తెలియజేయునది ఏమనగా మీ హాజరు నిమిత్తం ది. 11-11-2025 వాయిదా అయివున్నది. కావున ఆ రోజు ఉదయం 10-00 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఏవేని అభ్యంతరములు వున్న యెడల తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానం చేయుదురు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదాతేది : 11-11-2025
గన్నవరం, **ఇట్లు**
ది.17-10-2025 **ఉప్పు సతీ సక్కుబాయి**
కోసూరు సుబ్రహ్మణ్యేశ్వరరావు,
న్యాయవాదులు, గన్నవరం – 521101
కృష్ణాజిల్లా. సెల్ : 8977570254, 98486 19545

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 141/2025
AND
I.A.No : 280/2025
IN
O.S.No : 141/2025

దిగదారి శ్రీనివాసులు .. పిటిషనర్ / వాది
వర్సస్
దేవరపల్లి వెంకటసుబ్బయ్య వగైరాలు .. రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To
రెస్పాండెంట్/ ప్రతివాది చిరునామా
యన్నం నరసింహారావు తండ్రి యల్లమంద అలియాస్ గణపతి, హిందూ, ప్రైవేటు ఉద్యోగి, వయస్సు 25 సం.లు, కలగొట్ల గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.
ప్రస్తుతం పనిచేయు ప్రదేశం:
నారాయణ జూనియర్ కాలేజీ, పడమట, బెంజ్ సర్కిల్ దగ్గర, ఈనాడు ఆఫీస్ ఎదురుగా, విజయవాడ పట్టణం, కృష్ణా జిల్లా.

పై నెంబరు పిటిషన్/దావాలో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరిపైనెంబరు పిటిషన్/దావా దాఖలు చేసినందున,సదరు పిటిషన్/దావాలో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 30-10-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణ లుంటే తెలుపుకునేది, లేనిచో మీపరోక్షమందు విమర్శించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ పి. యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం. రంగారెడ్డి,
అద్వకేట్స్, గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

ప్రకటన
మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టులో

I.A. 1064/2024 in O.S. 155/2016

Between
Domathoti Jacob Jaya Kumar (died) and 4 others ... Petitioners
And
Domathoti David Eswar Lal (died) and others . ... Respondents

R6 : Domathoti Esther Rani, W/o Late Charles Nicodamas, R/o Railway Quarters, Quarter No. 69/A, Opp. Railway Station, Gudivada - 521301
R7 : Domathoti Paul Sunil, S/o Late Charles Nicodamas, R/o Railway Quarters, Quarter No. 69/A, Opp. Railway Station, Gudivada - 521301

పై నెంబరు I.A.లో 6 & 7 Respondents కు నోటీసులు అమలు నిమిత్తం పై కోర్టువారు ది. 12-11-2025 తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి యెదుట స్వయంగా గానీ, లేదా మీ వకీలు ద్వారా గానీ హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీకు పరోక్షంగా తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 12-11-2025
గుడివాడ
ది.16-10-2025

Pamarathi Srinivasa Rao, B.A., B.L.,
పిటీషనర్స్ తరపు న్యాయవాది
Gudivada. Cell : 98483 90457

ప్రకటన
మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టులో

I.A. 1074/2024 in O.S. 155/2016

Between
Domathoti Jacob Jaya Kumar (died) and 4 others ... Petitioners
And
Domathoti David Eswar Lal (died) and others . ... Respondents

R6 : Domathoti Esther Rani, W/o Late Charles Nicodamas, R/o Railway Quarters, Quarter No. 69/A, Opp. Railway Station, Gudivada - 521301
R7 : Domathoti Paul Sunil, S/o Late Charles Nicodamas, R/o Railway Quarters, Quarter No. 69/A, Opp. Railway Station, Gudivada - 521301

పై నెంబరు I.A.లో 6 & 7 Respondents కు నోటీసులు అమలు నిమిత్తం పై కోర్టువారు ది. 12-11-2025 తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి యెదుట స్వయంగా గానీ, లేదా మీ వకీలు ద్వారా గానీ హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీకు పరోక్షంగా తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 12-11-2025
గుడివాడ
ది.16-10-2025

Pamarathi Srinivasa Rao, B.A., B.L.,
పిటీషనర్స్ తరపు న్యాయవాది
Gudivada. Cell : 98483 90457

ప్రకటన
మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టులో

I.A. 1075/2024 in O.S. 155/2016

Between
Domathoti Jacob Jaya Kumar (died) and 4 others ... Petitioners
And
Domathoti David Eswar Lal (died) and others . ... Respondents

R6 : Domathoti Esther Rani, W/o Late Charles Nicodamas, R/o Railway Quarters, Quarter No. 69/A, Opp. Railway Station, Gudivada - 521301
R7 : Domathoti Paul Sunil, S/o Late Charles Nicodamas, R/o Railway Quarters, Quarter No. 69/A, Opp. Railway Station, Gudivada - 521301

పై నెంబరు I.A.లో 6 & 7 Respondents కు నోటీసులు అమలు నిమిత్తం పై కోర్టువారు ది. 12-11-2025 తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి యెదుట స్వయంగా గానీ, లేదా మీ వకీలు ద్వారా గానీ హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీకు పరోక్షంగా తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 12-11-2025
గుడివాడ
ది.16-10-2025

Pamarathi Srinivasa Rao, B.A., B.L.,
పిటీషనర్స్ తరపు న్యాయవాది
Gudivada. Cell : 98483 90457

మహిళలకు రక్షణ కల్పించాలి: ఐద్వా

ప్రజాశక్తి-కంకిపాడు : విశాఖపట్నం నుండి హైదరాబాద్ వెళ్లే రైలులో మహిళపై అగంతకుడు కత్తితో బెదిరించి అత్యాచారం చేయడానికి నిరసనగా ఐద్వా పెనమలూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తాడిగడప కరకట్ట మీద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా మండల కార్యదర్శి పాతాళ లక్ష్మీ, మాట్లాడుతూ మహిళల భోగిలోకి ప్రవేశించిన నిందితుడు ఆమె నగదును దోచుకెళ్ళడంతో పాటు ఆమెను బెదిరించి అత్యాచారం చేయడం సభ్యసమాజం తలదించుకునలా ఉందన్నారు. ఈమధ్య కాలంలో మహిళలపై దాడులు పెరుగుతున్నాయని, మహిళలపై దాడులు తగ్గాలంటే కఠిన చట్టాలు అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా రైళ్లలో పోలీసుల నిఘాపెంచాలని, ప్రతి భోగిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, బాధిత మహిళలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణ, భవాని, రమ, వాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

ప్రజాశక్తి-బంటుమిల్లి : మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా పెడన నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఉప్పాల రాము కోటి సంతకాల కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని నాగన్న చెరువు గ్రామంలో 300 సంతకాలు, మల్లం పూడిలో 300, చోరంపూడిలో 800, ముల్లపరులో 600, ఆముదాలపల్లిలో 300 సంతకాలు సేకరించినట్లు ఉప్పాల రాము తెలిపారు. బంటిమిల్లి వైసిపి మండల కన్వీనర్ ముత్యాల నాగేశ్వరరావు, ఎంపీపీ వెలివిల చిన్నబాబు, వైస్ ఎంపీపీ వడిమి చిన్నారిబాబు, తిరుమాని శ్రీనివాసరావు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలుపై జెసి సమీక్ష

ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రస్తుత ఖరీఫ్ సీజన్కు వరికోతలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్ అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం రెవిన్యూ డివిజన్ పరిధిలో మండల తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులతో ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏర్పాట్ల పై సమీక్షించారు. గోనె సంచుల లభ్యత, ధాన్యం రవాణాకు లారీలు, ట్రాక్టర్ల ఏ ర్పాటుపై ఆరాతీసారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి పుణ్యక్షేత్రానికి రోజురోజుకు పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ఎదుట ఉన్న స్వామి వారి కోనేరు ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం సీజీఎఫ్ నిధులు రూ.కోటి ఇరవై లక్షలతో నూతనంగా కేశ ఖండనశాల, టాయిలెట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ వేద మంత్రోచ్చారణల మధ్య శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోపిదేవి దేవస్థానంలో భక్తుల సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ప్రతి రోజు పెద్దసంఖ్యలో తరలివస్తున్న భక్తుల కోసం ఇప్పటికే చేపట్టిన భక్తుల కోసం గదులు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి కావచ్చినట్లు తెలిపారు. ఇంకా భక్తుల కోసం దాతలు ముందుకు వస్తే వారి పేరుతో

గదులు, కాటేజీలు నిర్మించే అవకాశం కల్పిస్తామని తెలిపారు. సోలార్ విద్యుత్ ఏర్పాటుకు దాతలు సహకరించి దేవస్థానం అభివద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు, ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, ఆలయ సూపరెన్టెండెంట్ అచ్యుత మధుసూదన రావు, ఎంపీడీఓ జంగం స్వర్ణ భారతి, సర్పంచ్ నందిగం మేరీ రాణి పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : విద్యతో పాటు క్రీడలలో నైపుణ్యతను సాధించి ఉద్యోగ అవకాశాలను సాధించుకోవాలని ఎన్‌టిఆర్ స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో గుడివాడ డివిజన్ స్థాయి స్కూల్ గేమ్స్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యలవర్తి మాట్లాడుతూ స్కూల్ గేమ్స్‌లో విజేతలుగా నిలచి, గుడివాడ డివిజన్ స్థాయిలో కూడా రాణించి, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలలో సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటి సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, ఎంపిడివో బివై విష్ణుప్రసాద్, క్రీడల ఇన్‌చార్జి కిరణ్, గుడివాడ, పెదపారుపూడి ఎంఇఓలు బాలాజీ, సురేష్, 12 మండలాలలోని పాఠశాల పిఇటిలు, పాల్గొన్నారు.

గుడివాడలో మాట్లాడుతున్న యలవర్తి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఉయ్యూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉయ్యూరు డివిజన్‌లో అండర్-14, అండర్-17 బాలబాలికల టోర్నమెంట్ కమ్ సెలక్షన్ శ్రీవిశ్వశాంతి స్కూల్‌లో శుక్రవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు వాలీబాల్ పోటీలు నిర్వహించగా పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు, తోట్లవల్లూరు, పమిడిముక్కల, మొవ్వ మండలాలనుండి 300 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఎంఈవో-2 సుధారాణి, హెచ్‌ఎం టీవీ నాగేశ్వరరావు, సూర్యశేఖర్, డివిజన్ కోఆర్డినేటర్ కంచర్ల బాలస్వామి, 30 మంది వ్యాయామ ఉపా ధ్యాయులు హాజరయ్యారు.

కొక్కిలిగడ్డ పిఎసిఎస్ చైర్మన్‌గా కోనేరు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం కొక్కిలిగడ్డ పిఎసిఎస్ చైర్పర్సన్ గా బొబ్బర్లంక గ్రామానికి చెందిన కోనేరు నాగేశ్వరరావు నియమితులయ్యారు. అలాగే సభ్యులుగా మలిశెట్టి రాజేంద్ర ప్రసాద్, కేసాని నాగమల్లేశ్వరరావులు నియమితులయ్యారు

సెంట్రల్ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్నవరం మండలం లోని ముస్తాబాద్ గ్రామంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్‌ను ఆధునీకరించి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ దారా సింగ్‌నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ముస్తాబాదలో సెంట్రల్ బ్యాంక్ బ్రాంచ్ 2013లో ప్రారంభించబడినప్పటి నుండి ప్రస్తుతం 72 కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలను కొనసాగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద బ్రాంచ్ మేనేజర్ కష్ణ, రీజినల్ హెడ్ సతీష్ బాబు, గాంధీ, అధికారులు పాల్గొన్నారు.

బ్యాంకు ప్రారంభోత్సవంలో పాల్గొన్న అధికారులు

న్యాయ సహాయం కోసం దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : న్యాయ సహాయం కోసం ఎదురుచూసే కక్షిదారులకు అండగా ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మీడియేటర్ల కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె.వి రామకష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ న్యాయవాదులు, సోషల్ వర్కర్లు, ఎన్జీవోలు, న్యాయ విషయ నిపుణులు తమ ఆసక్తిని బట్టి అక్టోబర్ 28వ తేదీ లోపు దరఖాస్తులను న్యాయ సేవధికారి సంస్థ మచిలీపట్నం కార్యాలయంలో గాని మండలం న్యాయ సేవాధికార కమిటీలకు గాని అందజేయాలని సూచించారు. దరఖాస్తులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మచిలీపట్నం కార్యాలయంలో శనివారం నుంచి అందుబాటులో ఉంటాయని తెలియజేశారు.

బాణాసంచా దుకాణాల ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-పామర్రు : దీపావళి పండుగ సందర్భంగా పామర్రు మండలంలో మందు గుండు సామాగ్రి దుకాణాల ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రదేశాన్ని రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారులు శుక్రవారం పరిశీలించారు. స్థానిక చల్లపల్లి రోడ్ లోని జగపతి ఓపెన్ ఆడిటోరియం షాపులు పెట్టేందుకు అనువైన ప్రదేశంగా ఎంపిక చేశారు. కేటాయించిన ప్రదేశాలలో లైసెన్స్ పొందిన దుకాణం దారులు స్టాళ్లను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి యన్. రాంబాబు,రెవెన్యూ డిటి మోహన్రావు, ఇన్స్పెక్టర్ రాము, ఏఎస్ఐ ఎండి అన్సారి పాల్గొన్నారు.

ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వ మే కొనుగోలు చేయాలని రైతు సంఘం గన్నవరం మండల కార్యదర్శి సూరగని సాంబ శివరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నదని, కానీ, అందులో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణయించిందన్నారు. మరి మితగా 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు బహిరంగ మార్కెట్లో అమ్ముకోవాలని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు.

హాస్టల్ విద్యార్థి మృతి

ప్రజాశక్తి కోడూరు : ఆరవ తరగతి విద్యార్థి అనారోగ్యంతో మృతిచెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచింది. కోడూరు మండల పరిధిలోని ఊటగుండం గ్రామానికి చెందిన ఆరెవరపు భార్గవ్(11) మోపిదేవి బిసి బాలుర గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్నాడు. ఈనెల 15వ సాయత్రం బాలుడు తనకు బాగోలేదని తండ్రి వెంకటేశ్వరరావు కు ఫోన్ చేయగా,తండ్రి వెళ్లి అవనిగడ్డ ప్రభుత్వ హాస్పటల్ కి తీసుకు వెళ్లి చూపించగా వారు మెరుగైన వైద్యం కోసం 108లో మచిలీపట్నం తరలించారు. అక్కడ నుంచి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడని కుటుంబసభ్యులు తెలిపారు. కానీ వైద్యులు మృతికి గల కారణాలు తెలపలేదని, తమ కుమారుడకి గతంలో ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఆకస్మికంగా కుమారుడు చనిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

భార్గవ్ (ఫైల్)

మహిళ అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలం లోని ఇందుపల్లి గ్రామంలో వివాహిత సీతా మహాల్క్షీ (45) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఇంట్లో గొడవల కారణంగా ఇంట్లో ఆత్మహత్య చేసుకుంది అనేది ఒక వాదన అయితే, ఆమె కుటుంబ సభ్యులు మాత్రం ఇది ఆత్మహత్య కాదని, ఆమెను ఆమె తోడికోడలు కుటుంబమే హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దారి సమస్య విషయంలో మతురాలు సీతామహాలక్ష్మి రెండు నెలలు క్రితం పోలీసులకు ముందుగానే ఫిర్యాదు చేసినా వారు తగిన చర్య తీసుకోలేదు అని ఆమె చివరకు ఆత్మహత్య చేసుకున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. దీనిపై గన్నవరం సిఐ శివప్రసాదరావు మాట్లాడుతూ మృతురాలు ఆగస్టు నెలలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందని, ఫిర్యాదు ఆదారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి చార్జి సీటు వేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. పోలీసు వారు సీతామహాలక్ష్మి పట్ల ఏ విధమైన నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించలేదన్నారు. ఆమె మృతికి కారణం ఏమిటనేది కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు విచారణ చేసి నిర్ధారిస్తామని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యుల ఫిర్యా దు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తర లిం చారు. పోస్ట్మా ర్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

సీతా మహాలక్ష్మి మృతదేహం

చెక్‌బౌన్స్ కేసులో వ్యక్తికి ఏడాది జైలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు చెక్ బౌన్స్ కేసులో వ్యక్తికి ఏడాది జైలు శిక్ష, రూ 7, 57, 142 లా జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పునిచ్చారు. స్థానిక నివాసి దున్నల మాధవి నుంచి 2020 సంవత్సరంలో స్థానిక నివాసస్థుడు తేలికట్టు నాగరాజు నోటు ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయలు, ఫోన్ పే ద్వారా ఐదు లక్షల పదిహేను వేల రూపాయలు తీసుకున్నాడు. 2022లో బకాయి చెల్లింపు నిమిత్తం నాగరాజు ఐడిబిఐ చెక్కును అందించాడు.కానీ అతని అకౌంట్లో డబ్బులు లేవని తెలియడంతో ఆమె కోర్టు ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన స్థానిక కోర్టు న్యాయమూర్తి శ్రీహరి శుక్రవారం జరిమానా జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

పాఠశాలకు ట్రాలీ స్పీకర్ బహూకరణ

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006- 07 విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించిన ఎస్ఎస్‌సి పూర్వ విద్యార్థులు సుమారు 12,,500 విలువైన ట్రాలీ స్పీకర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వి విజయ కుమారి సమక్షంలో శుక్రవారం పాఠశాలకు బహూకరించారు. ఈ కార్యక్రమం లో పి డి ఎం అరుణ, సి హెచ్ రాజేశ్ , సిబ్బంది పాల్గొన్నారు.

24న జాబ్ మేళా

ప్రజాశక్తి-మైలవరం : స్థానిక లక్కిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 24న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్లా రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గొల్లపూడిలోని స్థానిక శాసనసభ్యుని కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించామన్నారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, లక్కిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైలవరం, జెకెసి జిల్లా ఉపాధి కల్పనా శాఖ, డిఆర్డిఏ, సిడాఫ్ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శివుని టెక్, విక్టర్ ఇండియన్ టెక్నికల్ సపోర్ట్, కాంసెన్ట్రిక్, హెట్రో ల్యాబ్స్, టాటా ఎలక్ట్రానిక్స్ వంటి ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు వయసు వారు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ముందుగా తమ పేరును పూర్తి వివరాలతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ రెజ్యూమ్‌తో పాటు ఆధార్, సర్టిఫికెట్ నకలతో హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాల కోసం 9966090377, 9959108829, 9502757755 లను సంప్రదించాలని కోరారు.

ముమ్మరంగా కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : కూటమి సర్కారు ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు అందని ద్రాక్షగా చేస్తుందని వైసిపి నాయకులు విమర్శించారు. విజయవాడ పశ్చి మంలో ఆ పార్టీ ఇన్చార్జ్ వెల్లంపల్లి శ్రీనివాసరావు సూచనలతో

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వాడవాడలా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సితార సెంటర్లో 45వ డివిజన్ అధ్యక్షులు సరగడ శంకర్ రెడ్డి, క్లస్టర్ 3 ఇన్చార్జి కేసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. భవానిపురం శివాలయం సెంటర్లో వైసిపి ఎన్టీఆర్ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షురాలు, 42వ డివిజన్ కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేసేందుకు తెరపైకి తీసుకువచ్చిన పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన

విజయవాడ : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ మొగలరాజపురంలోని వీరమనేని పెద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సును శుక్రవారం స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాలభవన్ ప్రోగ్రాం మేనేజర్ జి శేఖర్ బాబు మాట్లాడుతూ.. మత్తుపదార్థాలైన ఆల్కహాల్, పొగాకు, గంజాయి లాంటివాటి వినియోగం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు తలెత్తుతాయన్నారు. యువత వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయురాలు యమ్ ప్రసన్న మాట్లాడుతూ.. విద్యార్థి దశలో మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మానసికంగా కృంగిపోవడం జరుగుతుందనిని తెలిపారు. నీతోడు మానసిక వికాసకేంద్రం జోనల్ కోఆర్డినేటర్ ఎస్ కె నజ్మా మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువతను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చుని, వారికి చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడులో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసిందని తెలిపారు. పొలసానపల్లిలో ఏర్పాటు చేసిన "బోస్కో డీ అడిక్షన్ కేంద్రాన్ని" ఉచితంగా సంప్రదించవచ్చుని, వివరాలకు ఫోన్ నంబర్ 9490492020ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ కో ఆర్డినేటర్స్ బి రమేష్, ఎమ్ లీలావతి, విద్యార్థులు పాల్గొన్నారు

వీఎంసి ఎసిజిగా రవీంద్రరావు

నేడు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ (జనరల్) (ఎసిజి)గా ఎన్‌టిఆర్ జిల్లా ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఎ. రవీంద్రరావును నియమిస్తూ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (ఎ) డిపార్ట్‌మెంట్ (ఎంఎ అండ్ యుడి (ఎ) శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేసింది. జిల్లా ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ నుంచి వీఎంసి ఎ.సి.జిగా ఈయనను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రెండు వారాల క్రితమే ఆదేశాలు జారీ చేసినా...ఎంఎ అండ్ యుడిలో ఏర్పడిన జాప్యం కారణంగా రవీంద్రరావు రోజుల తరబడి పోసింగ్ కోసం ఎదురు చూడక తప్పలేదు. నగరపాలక సంస్థలో కమిషనర్ తరువాత ఎంతో కీలకమైన ఎ.సి.జి పోస్టు ఏడాదికి పైగా ఖాళీగానే ఉంది. ప్రస్తుతం ఈ బాధ్యలను కూడా నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (ప్రాజెక్టు) డాక్టర్ జి చంద్రశేఖర్ నిర్వర్తిస్తున్నారు. ఇక్కడ ఎసిజిగా పని చేసిన మహేష్ పదోన్నతిపై ఆర్‌డిఒగా రాయలసీమ ఏడాది క్రితం వెళ్లారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ పోస్టు భర్తీ కాలేదు. రవీంద్రరావు గతంలో నందిగామ ఆర్‌డిఒగా, గుంటూరు కోనేరు రంగారావు కమిటీ డిప్యూటీ కలెక్టర్‌గా పని చేశారు. అంతక ముందు విజయవాడ అర్బన్, రూరల్ మండలాల తహశీల్దార్‌గా కూడా పని చేశారు. బదిలీపై వీఎంసికి వస్తున్న ఈయన ఒక సంవత్సరం పాటు ఎ.సి.జిగా బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఆయన ఓన్‌పే అండర్ ఫారెన్ సర్వీస్ ఆధారంగా ఇక్కడ పని చేస్తారు. వీఎంసి ఎ.సి.జిగా ఎంఎ అండ్ యుడి నుంచి తనకు జాయినింగ్ అవ్వమని ఆదేశాలు అందాయని, శనివారం తాను బాధ్యతలు స్వీకరిస్తానని ప్రజాశక్తితో రవీంద్రరావు అన్నారు. ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గా రవీంద్రరావు పది మాసాలు బాధ్యతలు నిర్వర్తించారు. అయితే కోనేరు రంగారావు కమిటీ (కెఆర్‌సి) డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తున్న పోసిబాబును ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గా ప్రభుత్వం బదిలీ చేయడంతో ఈ నెల 10 రవీంద్రరావు స్థానంలో బాధ్యతలు చేపట్టారు.

అవినీతిపై విచారణ జరపాలి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : పేద మహిళల కుటుంబాల్లో ఆర్థిక స్వావలంబన కలిగేందుకు ఏర్పడిన వెలుగు ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదే విషయమై జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపీపీ రాబర్ట్ పలు అంశాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. 2022-2023లో మహిళా సంఘాల వివోలకు లింకేజీ రుణం మంజూరు కోసం మండలంలో కొన్ని గ్రూప్‌ల ద్వారా గేదలను కొనుగోలు చేయించి, ఆ తర్వాత లింకేజీ రుణం వచ్చిన గ్రూపులు తమకు గేదలు అవసరంలేదని తెలిపారు. ఇదే అదునుగా చూసుకుని లోను మంజూరు చేయాలంటే రూ.పది వేలు నుంచి రూ.15 వేలు వరకు ఎపిఎం శ్రీనివాస్‌కి చెల్లించుకోవాల్సి వచ్చింది. డబ్బులు చెల్లించిన లబ్ధిదారులు గేదెలను కొనుగోలు చేయనవసరం లేదని ఎపీఎం ఒప్పందం చేసుకున్నారు. ఈ విషయాన్ని మహిళలు తన దృష్టికి

తీసుకొచ్చారని సర్వసభ్య సమావేశంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. మహిళల నుంచి నాటి ఎపిఎం శ్రీనివాస్ లక్షలాది రూపాయలు వసూలు చేసి లోను మంజూరు చేశారని తెలిపారు. మండలంలోని అన్ని వివోలను విచారణ జరిపితే లక్షల రూపాయలు స్కాం బయట పడుతుందని, అందుబల్ల విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

కార్మిక చట్ట సవరణలను వ్యతిరేకించాలి : సిఐటియు

ప్రజాశక్తి- నందిగామ : రాష్ట్ర ప్రభుత్వం ఏక పక్షంగా కార్మికుల పనిగంటలను పెంచడాన్ని కార్మిక చట్ట సవరణలను వ్యతిరేకించాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు కె.గోపాల్ కోరారు. శుక్రవారం నందిగామ మున్సిపల్ వర్కర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ.. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న రోజుకి 8 గంటల పని విధానాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం 10 గంటలకు

పెంచిందని తెలిపారు. 8 గంటల పని పునరుద్ధరణ కోసం ఆందోళనలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు డి.సైదా, పూట్టా మాణిక్యం, గరికపాటి ప్రసాదు, రాజరత్నం, రూత్తుమ్మ, నాగరాజు, కార్మికులు పాల్గొన్నారు.

గుంటుపల్లిలో చెత్త తొలగింపు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన ఆకతాయిలు చెత్త వేయడంతో, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారి పక్కన పడిన చెత్తను గుంటుపల్లి ఈవో మురళి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బంది తొలగించారు.

తిరుపతమ్మను దర్శించుకున్న సినీనటి రాశి

ప్రజాశక్తి-వత్సవాయి : పెనుగంచిప్రోలులోని శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని సినీ నటి రాశి శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. 16 సంవత్సరాల క్రితం అమ్మవారి ముడుపు కట్టి పాప పుట్టాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆ కోరిక నెరవేరునందున ఈ మొక్కు తీర్చుకోవటానికి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నట్లు తెలిపారు.

జిల్లా స్థాయి పోటీలకు మునకుళ్ళ విద్యార్థినులు

ప్రజాశక్తి - తిరువూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా స్థాయి పోటీలకు తిరువూరు మండలం మునకుళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికైనట్లు ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు జి.రామకృష్ణ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నరసాపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం డివిజన్ స్థాయిలో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో తమ పాఠశాల నుంచి అండర్ 17 పోటీలలో బి. అఖిల, అండర్ 14 పోటీలలో షేక్ షమ విద్యార్థినులు పాల్గొని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. విద్యార్థినులను, ఫిజికల్ డైరెక్టర్ వేణి కృష్ణమ్మను ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

కొండపల్లి మున్సిపల్ చైర్మన్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు హామీ ఇచ్చారు. కొండపల్లిలోని జగనన్న కాలనీని శుక్రవారం ఆయన పరిశీలించారు. స్థానికులు పడుతున్న ఇబ్బందులను స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి కొండపల్లి మున్సిపాలిటీకి రావలసిన సిఎస్ఆర్ నిధుల ద్వారా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, జనసేన మైలవరం అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ), కొండపల్లి మున్సిపాలిటీ జనసేన అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, ఏఈ మోషిమా బేగం పాల్గొన్నారు.

ప్రతిభ స్కూల్స్ అధినేతకు పురస్కారం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామకు చెందిన ప్రతిభ స్కూల్స్ అధినేత ఎండి షేర్ అలీకి రాష్ట్ర శ్రేష్ట విద్యా సేవా పురస్కారం అందజేసిన సందర్భంగా శుక్రవారం నందిగామ న్యాయవాదులు షేక్ కరీముల్లా, సమీర్, ఆశా, బాష తదితరులు సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తిలో 25 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన వ్యక్తి షేర్ అలీ అని కొనియాడారు. సామాన్య, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే ఉద్దేశంతో అతి తక్కువ ఫీజులతో అత్యుత్తమ బోధన అందించారని తెలిపారు.

నిధులు గోల్‌మాల్‌పై డిఎల్‌పిఒ విచారణ

ప్రజాశక్తి -కంచికచర్ల : కంచికచర్ల గ్రామ పంచాయతీలో నిధులు గోల్ మాల్ విషయంపై విజయవాడ డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్ శుక్రవారం విచారణ చేపట్టారు. 2024 అక్టోబర్ వరకు కంచికచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గుమాస్తాగా పని చేసిన షేక్ నాగులు, బిల్ కలెక్టర్ వెంకట గుప్తా.. ఇరువురు గ్రామ పంచాయతీలో ఇంటి పన్నులు, షాపుల అద్దెలు వసూలు చేసిన నిధులు పంచాయతీ ఖాతాకు జమ చేయకుండా దుర్వినియోగానికి పాల్పడ్డారు. సుమారు రూ.27 లక్షల మేర నిధులు గోల్ మాల్ కావడంతో పంచాయతీ కార్యదర్శి ఈ విషయంపై జిల్లా పంచాయితీ అదికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా నిధులు దుర్వినియోగానికి పాల్పడిన ఇరువురు సిబ్బందికి నోటీసులు జారీ చేశారు. అలాగే

రికార్డులు సిద్ధం చేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఇందులో భాగంగా డిఎల్‌పిఒ రికార్డులు తనిఖీ చేసి నిధులు దుర్వినియోగానికి పాల్పడిన సిబ్బందిని విచారించారు. వాడుకున్న నిధులను తక్షణమే పంచాయతీకి జమచేయాలని ఆదేశిం చారు. పంచాయతీలో నిధులు గోల్ మాల్ ఆయిన విషయం నిజమేనని డీఎల్పీఓ తెలిపారు. తన విచారణలో వెలుగు చూసిన విషయాన్ని ఉన్నతాధి కారులకు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ ఐ నానిబాబు, పాల్గొన్నారు

మాట్లాడుతున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాదు

అన్ని రంగాల్లో బాలికలు రాణించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-చల్లపల్లి: భారతీయ సంస్కృతిలో స్త్రీలకు ఎంతో ప్రాధాన్యత ఉందని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లి గురుకుల బాలికల పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన అంతర్జాతీయ బాలిక దినోత్సవ జిల్లా స్థాయి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యారంగంలో బాలికలే ముందు వరుసలో ఉన్నారని, అవకాశాలను అందిపుచ్చుకొని చదువులో ప్రతిభ చూపి అన్ని రంగాలను రాణించాలని ఆకాంక్షించారు. భారతదేశంలో శక్తివం తమైన మహిళలు స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారని తెలియజేశారు. ఐసిడిఎస్ పి డి ఎం. రాణి అధ్యక్షతన జరిగిన సభలో ప్రత్యేక అధికారి పి. సాయి బాబు, ఎంపీపీ కోట విజయ రాధిక,సర్పంచ్ పైడిపాల కృష్ణకుమారి, స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ బోలెంనాగమణి,సిబికె ఈశ్వరరావు, ట్రైనీ ఎస్సై కె. శ్రీలత, ఎంపీడీవో ఆనంద కుమారి, సిడిపిఒలు ఎస్ విశ్వనాథ, శేషుకుమారి, మంగ, సముద్రవేణి, బేబీ సుకన్య పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : గ్రామీణ ప్రాంత ప్రజలకు హెచ్ఐవి, ఎయిడ్స్, టుబర్క్యులోసిస్ (టిబి), సుఖ వ్యాధులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఇన్‌చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబటి వెంకట్రావు తెలిపారు. ప్రతి ఒక్కరు హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ పాఠశాలల్లోని విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ అవగాహన పెంపొంది ంచేందుకు ఆటలు, క్విజ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు నగదు, ప్రశంస పత్రాలు జిల్లా ఇంటర్మీ డియట్ విద్యా అధికారి ఎస్. సరళ కుమారి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ ఎల్. మధుసూదన్ రావు, సిఎస్ఓ సాక్షి గోపాల్ రావు, సిపిఓ కే. రవికుమార్, సాల్మన్ రాజు, రెక్ నోడల్ ఆఫీసర్, కే. రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

కెయులో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా యూనివర్సిటీ లోని ఇంజనీరింగ్ కళాశాలలో స్టడీ గైడ్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి సునీత కడియాల ఆధ్వర్యంలో నిపుణుల బృందం ఉన్నతవిద్య, కెరీర్ గైడెన్స్‌పై ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉపకులపతి ఆచార్య కే రాంజీ మాట్లాడుతూ గత సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు నూటికి నూరు శాతం ప్రాంగణ ఎంపికల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, ఈసారి కూడా మరిన్ని బహుళజాతి సంస్థలను ప్రాంగణ ఎంపికల కోసం వర్సిటీకి తీసుకుస్తామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్ఆర్ఎం అమరావతి యూనివర్సిటీ నుండి విచ్చేసిన ఆచార్య జి వి చలం మాట్లాడుతూ గతంలో కంటే ఈ రోజుల్లో ఉన్నత విద్యకు వివిధ దేశాలకు వెళ్లడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు కావలసినన్ని సదుపాయాలు కల్పిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని సూచించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కెయు విసి కె. రాంజీ

పరిశోధనల వైపు విద్యార్థులు దృష్టి సారించాలి

మాట్లాడుతున్న శేషగిరి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీని శుక్రవారం కొచ్చిలోని నేవల్ ఫిజికల్ అండ్ ఓషనోగ్రఫీ లేబరేటరీకు చెందిన శాస్త్రవేత్త (సైంటిస్ట్-హెచ్) దువ్వూరి శేషగిరి సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గగన లక్ష్యాలను గుర్తించే రాడార్-భారత దక్షిణం అను అంశంపై విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి నిపుణుల ప్రసంగం చేశారు. ఎయిర్ ఇంటర్సెప్ట్ రాడార్ సాంకేతిక పరిజ్ఞానం, దాని అభివృద్ధి భారత వాయుసేనలో దాని ప్రాధాన్యతను వివరించారు. రాడార్ సాంకేతికతలోని సిగ్నల్ ప్రాసెసింగ్ ట్రాకింగ్ టార్గెట్ ఐడెంటిఫికేషన్ అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా వివరించారు. సమకాలీన యుద్ధాలలో రక్షణ రంగంలో రాడార్ ఒక కీలకమైన ఆయుధం అని, భారతదేశం స్వదేశీ పరిశోధన అభివృద్ధి ద్వారా రాడార్ సాంకేతికతలో ఆత్మ నిర్భరత సాధించడం అత్యవసరమని దువ్వూరి శేషగిరి పేర్కొన్నారు. రక్షణ రంగంలో ఇంజనీర్ల పాత్ర కీలకమని తదనుగుణంగా విద్యార్థులు పరిశోధన ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలని హితవు పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, పి.సిద్ధయ్య, యూజమాన్య సలహాదారు డాక్టర్ పి.రవీంద్ర బాబు పాల్గొన్నారు.

కవి కొల్లూరి మృతికి సంతాపం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రముఖ కవి, ఎక్స్ రే కొల్లూరిగా గుర్తింపు పొందిన ఎక్స్‌రే సాహిత్య సేవా సంస్థ వ్యవస్థాపకులు కొల్లూరి సూర్యనారాయణమూర్తి ఆకస్మిక మరణం పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సంతాపం తెలిపారు. శుక్రవారం బద్ధ ప్రసాద్ తన కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ సూర్యనా రాయణ మూర్తి మరణం తనను ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కూడా పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం గురించి తనతో ఫోన్లో మాట్లాడినట్లు తెలిపారు. చివరి శ్వాస విడిచే వరకు సాహితీ, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల నిర్వహణ గురించి పరితపించే వారన్నారు. కొల్లూరి మతికి ప్రగాఢ సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని బుద్ధ ప్రసాద్ ప్రకటించారు.

విజేతలకు బహుతులు అందజేత

ప్రజాశక్తి-ఉంగుటూరు : యువభారత్-మైభారత్ కార్యక్రమంలో బ్లాక్ స్థాయి క్రీడా కార్యక్రమంలో భాగంగా ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో బాలురకు వాలీ బాల్, షాట్పుట్ పరుగు పోటీలు, అలాగే బాలికల విభాగంలో కబడీ, పరుగు షాట్పుట్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి. ఎస్. వి. ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీహరి, ఫిజికల్ డైరెక్టర్ సత్యనారాయణ, మైభారత్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ సెమినార్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : విద్యార్థుల్లో ఆలోచనాశక్తి, పరిశోధనాత్మక దృష్టికోణం పెంపొంది చేదుకు సైన్స్ పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా విద్యాధికారి పి.వి.జె. రామారావు పేర్కొన్నారు. కృష్ణా జిల్లా స్థాయిలో జిల్లా సైన్స్ అధికారి మొహమ్మద్ జాకీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సైన్స్ సెమినార్లో ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. జిల్లా స్థాయిలో గన్నెల స్రవంతి (జెడ్పీహెచ్ఎస్, పెనమలూరు) మొదటి స్థానం, సుద్దులూరి షీలా రాణి (జెడ్పీహెచ్ఎస్, ఆరుగోలు) రెండవ స్థానం, సాలా వాగ్దేవి (ఎపిఎల్ పార్క్ హైస్కూల్, మచిలీపట్నం) మూడవ స్థానం సాధించారన్నారు. ఈ ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్లో పాల్గొనే అర్హత పొందారని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు శనివారం విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాల ఎస్.జె. సెంటర్లో జరుగుతాయన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా తమ ప్రతిభను ప్రదర్శించి కృష్ణా జిల్లాకు గౌరవం తీసుకురావాలని కోరారు.

పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్టా) : జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పెండింగ్ బిల్లులు, కార్మికులకు బకాయి ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఏపీ మధ్యాహ్న భోజన పథకం సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి పివిజె రామారావుకు వినతి పత్రం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ దివ్యవాణి మాట్లాడుతూ ఈ పథకంలో పని చేస్తున్న వారంతా అట్టడుగు వర్గాలకు చెందిన వారిని రెక్కడితేగాని డొక్కాడని కుటుంబాల్లోని మహిళలు రోజుకు దాదాపు 8 గంటలపాటు పనిచేస్తున్నారని కేవలం 3 వేలరూపాయలు అతి తక్కువ వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నరన్నారు. చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతున్నామని రోజు రోజుకు నిత్యావసర సరుకులు ధరలు, గ్యాస్ ధరలు భారీగా పెరిగిన నెలలు తరబడి వేతనాల బిల్లులు పెండింగ్లో ఉండటం వలన కార్మికులు కుటుంబాలు ఆర్థికంగా అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతినెలా ఐదో తారీకులోపు బిల్లులు, జీతాలు చెల్లించాలని కార్మికుల తరపున డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు మోకా లక్ష్మి సభ్యులు రాజ్యలక్ష్మి ,వెంకటేశ్వరమ్మ, వాకలమ్మ, కష్ణకుమారి, సిఐటియు మండల కన్వీనర్ సిహెచ్ జయరావు తదితరులు పాల్గొన్నారు.

మాతృత్వ మరణాల నివారణపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్

ప్రజాశక్తి- కలక్టరేట్ (కష్టా) : జిల్లాలో మాతృత్వ మరణాలు సంభవించకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో వైద్యాధికారులతో సమావేశమై ప్రసూతి మరణాలపై సమీక్షించారు. ఈ క్రమంలో ఆయన జిల్లాకు సంబంధించిన రెండు ప్రసూతి మరణాల కేసులను విచారించి, వారి మరణానికి గల కారణాలను వారికి చికిత్స చేసిన వైద్యులను, ఘటనా వివరాలను బాధితుల బంధువులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతృత్వ మరణాలను నివారించాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందన్నారు. ముఖ్యంగా హై రిస్క్ ప్రెగ్నెంట్ కేసుల విషయంలో వైద్యులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రాణనష్టం జరక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వారి పరిధిలోని గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, వారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నప్పటికీ అవసరమైన వైద్య పరీక్షలు, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడుతున్నది లేనిది ఆరా తీయాలని సూచించారు. వారు తీసుకోవాల్సిన పోషకాహారం, ప్రత్యేక జీవనశైలి విధానంపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వెంకట్రావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ శేషు, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రేమ్ చంద్, జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గన్నవరంలో వరుస ప్రమాదాలతో బెంబేలు

గన్నవరంలో జాతీయ రహదారిపై జరుగుతున్న వరుస ప్రమాదాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. దాదాపు 15 రోజుల్లో నలుగురు ప్రాణాలను కోల్పోయారు. వీరిలో ప్రజాశక్తి విలేఖరి నెక్కలపు శ్రీనివాస్, ముఠా కార్మికుడు గోనేపల్లి రాధాకృష్ణ, గరికిపాటి సుబ్బారావు ప్రాణాలు వదిలారు. పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యతో నిరంతరం రోడ్డు ప్రమాదాల్లో ప్రజల ప్రాణాలుపోతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

● 15 రోజుల్లో నలుగురు మృత్యువాత ● పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : అత్యంత రద్దీగా ఉండే గాంధీ బొమ్మ సెంటర్, రైతుబజార్ సెంటర్, వెంకటేశ్వర థియేటర్ సెంటర్, చైతన్య స్కూల్ వద్ద, హెచ్‌సిఎల్, కేసరపల్లి సవారుగూడెం లాంటి కీలకమైన ప్రాంతాల్లో పోలీసుల పెట్రోలింగ్ అరకొరగా ఉండటంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. దెబ్బలతో బయటపడిన కేసులు లెక్కకు మించి ఉన్నాయి. అయినా అధికారులు వీటికి ప్రత్యామ్నాయం ఆలోచించకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు.

హెవీ లోడ్లు ఉన్న లారీలను పట్టణంలోకి రానీయకుండా పశ్చిమ బైపాస్ నుండి మళ్లించినట్లయితే ఈ ప్రమాదాలను అరికట్టడానికి ఆస్కారం ఉంటుందని పలువురు అంటున్నారు. కుటుంబంలో పెద్దదిక్కు దూరమైతే ఆ కుటుంబాల భవిష్యత్తు ఏమవుతుందనే ఆలోచనా లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధుల తీరు కొనసాగుతోంది.ఇప్పటికైనా ప్రమాదాల నివారణకు, ప్రజల ప్రాణాల రక్షణ కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణం స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మృతిచెందిన ప్రజాశక్తి విలేకరి శ్రీనివాస్

ఇటీవల సైకిల్‌పై వెళుతున్న ముఠా కార్మికుడిని ఢీకొన్న వాహనం

గురువారం జరిగిన ప్రమాదంలో మృతిచెందిన సుబ్బారావు

రైతుల నుండి ధాన్యం సేకరించాలి : జెసి

ప్రజాశక్తి - తిరువూరు : రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలాక్కియా రైతు సేవా కేంద్రాల సిబ్బందినిసొసైటి కార్యదర్శులను ఆదేశించారు. తిరువూరు మండలం, మునుకుళ్ళలో రైతు సేవ కేంద్రాన్ని జెసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. లక్ష్మీపురంలో శ్రీవిజయ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీ రైస్ మిల్‌ను తనిఖీ చేశారు. వాహిని ఇంజినీరింగ్ కళాశాలలో ధాన్యం కొనుగోలు సేకరణపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె.మాధురి, సివిల్ సప్లయ్ డిఎం టి.సతీష్, తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి 3వ డివిజన్ ప్రభుత్వ బాలుర పాఠశాల నుంచి ఎర్రకట్ట వరకు వేస్తున్న రహదారి నిర్మాణ పనులను కొండపల్లి మునిసిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు శుక్రవారం పరిశీలించారు. వైఎస్ చైర్మన్ శ్రీనివాస్, 3వ వార్డు నాయకులు దామెర్ల వెంకట్రావుతో కలిసి పరిశీలించారు. రహదారిని సాధ్యమైనంత త్వరగా నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం పాఠశాల వెనుక నివసించే వారికి దారికి ఇబ్బందిగా ఉండటంతో కల్వర్టు నిర్మించాలని స్థానికులు చైర్మన్ దృష్టికి తీసుకురాగా ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో చనుమోలు సత్యం, భయ్యా రామోజీ పాల్గొన్నారు.

డేటా సెంటర్ల రాకపై హర్షం

ప్రజాశక్తి-గంపలగూడెం: ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి ఆధ్వర్యంలో విశాఖ నగరానికి ఒక లక్ష 37 వేల కోట్ల విలువైన గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి డేటా సెంటర్‌లు రావడం హర్షణీయమని గంపలగూడెం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి నేతలు విలేకరులతో మాట్లాడుతూ.. డేటా సెంటర్ రాకతో రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పన జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, రేగళ్ల వీరారెడ్డి, డివి కష్టారావు, బూరుగు నారాయణ, ఇనుగంటి మధుసూదన రావు, కోట వెంకటేశ్వరరావు, గువ్వల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, తెలంగాణ తరహా జీతాలు, విద్యుత్ ఉద్యోగులకు నాలుగు డిఎలు తక్షణమే చెల్లించాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విటిపిఎస్ కొత్త గేటు వద్ద ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో రీజనల్ సెక్రటరీ కె వాసు దేవన్, రీజనల్ నాయకులు ఇ కొండలరావు, కె నారాయణ, పాపయ్య పాల్గొని శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయడం, జెఎల్ఎం గ్రేడ్-2లు పీస్ రేటు వర్కర్ కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించటం, పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు డాక్టర్ ఎన్టిటిపిఎస్ భద్రత చర్యలు కల్పించాలని, పని ప్రదేశాల్లో మహిళలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

సిజెఐపై దాడితో ప్రజాస్వామ్యానికి ముప్పు

● మంద కృష్ణ మాదిగ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడి దేశంలోని కోట్లాది మంది దళితులైనా, వారి ఆత్మ గౌరవంపైనా, రాజ్యాంగంపైనా జరిగిన దాడని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కష్ణ మాదిగ అన్నారు. సిజెఐపై దాడి ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని తెలిపారు. సిజెఐపై జరిగిన దాడిపై నిరసగా ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో మందకృష్ణ పాల్గొని మాట్లాడుతూ సిజెఐపై జరిగిన దాడిని.. దేశంలోని ప్రతి ఒక్కరూ ఖండించారని తెలిపారు. దాడి చేసిన న్యాయవాదిపై ఇంత వరకు అరెస్టు చేయకపోవడం దారుణమని అన్నారు. సాక్ష్యాత్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపైనే దాడికి పాల్పడితే.. ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఈ దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో త్వరలో చలో హైదరాబాద్, చలో అమరావతి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జాతీయ నాయకులు మంద వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పేరెల్లి ఎలీషా రావు, కోటా దానియేలు, తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న మంద కృష్ణ

ప్రజాశక్తి-మైలవరం : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ మైలవరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి తాశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ అబ్దుల్ దర్యాకు అందజేశారు.

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నల్ల జెండాలు, నల్లరిబ్బన్లతో నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. దాడికి పాల్పడిన నిందితుడిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మైలవరం నియోజకవర్గ నాయకులు మందారి నాగేశ్వరరావు, రెడ్డిగూడెం ఎంఆర్‌పిఎస్ ఇన్చార్జి పల్లెపాం రమేష్, పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయానికి స్థలం దానం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం కోసం స్థానిక టిడిపి నాయకులు నాదెండ్ల భాస్కరరావు కుమారుడు, శ్రీరాంపురం పిఎసిఎస్ అధ్యక్షుడు నాదెళ్ల చెన్నకేశవరావు (కేశిబాబు) 7 సెంట్ల భూమిని కొనుగోలు చేసి గ్రామ పంచాయతీకి దానం చేశారు. ఈ మేరకు పంచాయతీ సర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ టికెవి రమణ, పంచాయతీ కార్యదర్శి రాజేష్‌లకు రిజిస్ట్రేషన్ పత్రాలను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నకేశవరావు మాట్లాడుతూ.. ఈ స్థలంలో త్వరలోనే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని శాశ్వత భవనం నిర్మాణం చేపడతామని తెలిపారు.

జీవన ఎరువులపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-వత్సవాయి : జీవన ఎరువులు వాడకం వలన పంట దిగుబడి పెరగడమే కాకుండా ఖర్చు కూడా తగ్గుతుందని డాక్టర్ కే ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం కిషోర్ అన్నారు. మండలాల్లోని కన్నెవీడు గ్రామంలో వివిధ పంటల్లో జీవన ఎరువుల ఆవశ్యకతను డాక్టర్ కే ఎల్ రావు కషి విజ్ఞాన కేంద్రం గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం రవి కిషోర్ రైతులకు అవగాహన కల్పించారు. సేద్య విభాగపు శాస్త్రవేత్త డాక్టర్ పి.ఎస్.శివ ప్రసాద్ ద్రవ, ఘన రూప జీవన ఎరువులు, వాటి వల్ల ఉపయోగాలు, జీవన ఎరువులు వాడటంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. డాక్టర్ ఎన్ రాజశేఖర్ పంటలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలను, యాజమాన్య పద్ధతులను వివరించారు.

ఉపాధ్యాయుల సమస్యలపై ఆందోళనలకు సిద్ధం : పిఆర్‌టియు

ప్రజాశక్తి-వత్సవాయి : ఉపాధ్యాయుల సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేయాల్సిన అవసరముందని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్ అన్నారు. మండలంలో డెమొక్రటిక్ పిఆర్‌టియు ఆధ్వర్యంలో వత్సవాయి మండలంలోని నాలుగు పాఠశాలకు బెస్ట్ ఎన్రోల్మెంట్ అవార్డ్‌లను రాష్ట్ర అధ్యక్షుడు డి శ్రీను చేతుల మీదుగా ప్రదానం చేశారు. సభ్యత్వ నమోదులో రాష్ట్ర అధ్యక్షులు డి.శ్రీను, డిపిఆర్‌టియు రాష్ట్ర సెక్రటరీ మల్లేశ్వర, రాష్ట్ర సేవా అధ్యక్షులు అర్చన, శ్రీనివాస్ రావు, జిల్లా అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి సుందర్ రావు పాల్గొన్నారు. బెస్ట్ ఎన్రోల్మెంట్ పాఠశాలలుగా ఎంపికైన ఎంపిపిఎస్ మక్కపేట, ఎంపిపిఎస్ భీమవరం, ఎంపిపిఎస్ వత్సవాయి, ఎంపిపిఎస్ పోలంపల్లి పాఠశాలలకు, ఉపాధ్యాయులకు శ్రీను సత్కరించి మెడల్స్

అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎల్ నాగరాజు మాట్లాడుతూ పిఆర్‌టియు చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. శ్రీను మాట్లాడుతూ.. మండలంలో బెస్ట్ పాఠశాలలుగా నిలిచిన పాఠశాలను ఆదర్శంగా తీసుకొని మిగిలిన పాఠశాలలు కూడా ఎన్రోల్మెంట్ పెంచడంలో తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌టిఇ మండల అధ్యక్షులు జక్కరవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి షేక్ జాను, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు బోధనేతర పనులు వద్దు : యుటిఎఫ్

ప్రజాశక్తి- కంచికచర్ల/వీరులపాడు : ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలకు దూరంగా ఉంచాలని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య తెలిపారు. వీరుల పాడులోని స్థానిక ఎన్జీవో అసోసియేషన్ హాల్‌లో యుటిఎఫ్ వీరులపాడు, కంచికచర్ల మండల శాఖల కార్యవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సుందరయ్య పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం వీరులపాడు, కంచికచర్ల మండల శాఖలకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరులపాడు మండల శాఖ గౌరవాధ్యక్షులుగా నాగేశ్వర గుప్తా, అధ్యక్షులుగా కె బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎన్ రవిని ఎన్నుకున్నారు. కంచికచర్ల మండల శాఖ గౌరవాధ్యక్షులుగా ఉలవలపూడి సుందరరావు, అధ్యక్షులుగా కె.ఫణీంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శిగా కామ ప్రభాకర్, సహాధ్యక్షులుగా జి.కృష్ణ, సహాధ్యక్షురాలుగా ఎన్.దుర్గాదేవి, కోశాధికారిగా మల్లారపు రామారావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం కృష్ణయ్య, జిల్లా సహాధ్యక్షురాలు లీల, రాష్ట్ర మాజీ కోశాధికారి కే సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శి డి హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్ల యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : ఎ.కొండూరు మండలం, కోదూరు రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సొసైటి అధ్యక్షులు యెలినేని కృష్ణారావు రైతులతో కలిసి ప్రారంభించారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం అందించే కనీస మద్దతు ధరకు విక్రయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ కె సూపర్ వైజర్ పి.వి.రాంబాబు, సొసైటీ మాజీ చైర్మన్ యెలినేని చంద్రశేఖర్ రావు, సగ్గుర్తి శ్రీ నివాసరావు, విఆర్ ఓ ఎన్. మధుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

ప్రజాశక్తి-మైలవరం : మైలవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మైలవరం, జి కొండూరు, రెడ్డిగూడెం మండలాల్లో ఎక్సైజ్ అధికారులు శుక్రవారం అనధికారిక మద్యం విక్రయాలపై విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రెడ్డిగూడెం మండలంకు చెందిన మురళీకృష్ణ వద్ద 7 మద్యం సీసాలు, జి కొండూరు మండలం వెలగలేరు గ్రామంలోని కంచర్ల రామకృష్ణ వద్ద ఏడు మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని ఇరువురిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ తెలిపారు.

పత్రికా స్వేచ్ఛను హరించొద్దు : వైసిపి

ప్రజాశక్తి-మైలవరం : ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే పత్రికా స్వేచ్ఛను హరించొద్దని వైసిపి మైలవరం మండల, పట్టణ అధ్యక్షులు గర్నెపూడి వెంకటరావు, పాల నారాయణరెడ్డిలు అన్నారు. సాక్షి కార్యాలయాలు, ఎడిటర్‌పై అక్రమ కేసులు బనాయించటాన్ని నిరసిస్తూ శుక్రవారం స్థానిక తాశీల్దార్ కార్యాలయం వద్ద పాత్రికేయులు, వైసిపి నాయకులు నిరసన తెలిపారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ అబ్దుల్ దర్యాకు అందజేశారు. నాయకులు మాట్లాడుతూ పత్రికలపై కేసులు పెట్టడమంటే పత్రిక స్వేచ్ఛను హరించడమేనని అన్నారు.

నూతన ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి-గంపలగూడెం: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డిఎస్‌సిలో విజేతల కుటుంబాలను గంపలగూడెం పిఆర్టియు శాఖ సందర్శించింది. మండలంలోని దాదాపు 20 మంది నూతన ఉపాధ్యాయులను, వారి తల్లిదండ్రులను సత్కరించింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ రంగనాథ్, జి రమేష్, మేరుగు జయశీలన రావు, అట్లూరి సుధాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

కట్టలేరుపై ప్రయాణం ప్రమాదకరం

ప్రజాశక్తి-గంపలగూడెం: కట్టలేరు తాత్కాలిక రోడ్డుపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రాళ్లపై నడక ప్రమాద కరంగా ఉంటే.. నేడు పునరుద్ధరించిన రహదారి సైతం రాకపోకలకు అనుకూలంగా లేకపోవడం ప్రజలను ఆందోళన కలిగిస్తోంది. త్వరితగతిన ప్రయాణానికి సౌకర్యంగా రహదారి నిర్మాణం జరగాలని ప్రజలు కోరుతున్నారు.

వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

దాళ్వా సాగుకు అనుమతివ్వాలని వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : రైతులు పండించిన సార్వా పంటను పూర్తిగా కొనుగోలు చేయాలని, ఈ సంవత్సరం రబికి వరి సాగుకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కృత్తివెన్ను తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం పండిన సార్వా పంట ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వం నిర్ణయించిన ఎంఎస్‌పి ధరకే కొనుగోలు చేసి రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. అలాగే ఐదు సంవత్సరాలుగా బంటిమిల్లి మెయిన్ కాలువ పరిధిలో దాల్వా పంటకు వరి సాగు అనుమతి ఇవ్వనందునా ఈ ప్రాంత రైతులు, కౌలు రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని, దాళ్వా పంటకు అనుమతి ఇవ్వాలని కోరారు. రైతు సంఘం కృష్ణజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, ఎస్ మురళి, కే రాంబాబు, కృత్తివెన్ను మండల రైతు సంఘం కార్యదర్శి పట్టపు ఏసుబాబు, పెద్ద సింగు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

జనరల్ నాలెడ్జిపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్లో జనరల్ నాలెడ్జ్‌పై అవగాహన సదస్సులు ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవనిగడ్డ ప్రగతి విద్యాసంస్థల అధినేత సనకా పూర్ణచంద్ర రావు , పెడన విశ్వ భారతి స్కూల్ ప్రిన్సిపాల్ గౌరీ ప్రసాద్ , మచిలీపట్నం సెయింట్ జాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ జాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ 5, 6 తరగతి నుంచి జనరల్ నాలెడ్జ్‌పై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్స్ హైస్కూల్ డైరెక్టర్ సాబు జాన్, ఝాన్సీ సాబ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంకేతికతతో రోడ్డు ప్రమాదాల నివారణ : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశం జరిగింది. రోడ్డు ప్రమాదాల స్థితిగతులు, రహదారులపై బ్లాక్ స్పాట్లకు తీసుకున్న చర్యలు, డ్రంక్ అండ్ డ్రైవ్, హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ కేసులు, ప్రమాదాల నివారణకు సాంకేతిక పరిజ్ఞాన వినియోగం తదితర అంశాలపై ఆయన అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులందరూ సమిష్టిగా కషి చేయాలని, ముఖ్యంగా జిల్లాలోని మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారి నంబర్ 65, జాతీయ రహదారి 216లపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ప్రమాదాలకు నిలయమైన బ్లాక్ స్పాట్లను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని, అవసరమైన చోట్ల ప్రమాదసూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏఐ పవర్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎన్నిమార్లు చెప్పినా

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

అమర్చక పోవడం పట్ల ఆయన జాతీయ రహదారుల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇది సరైనది కాదని హెచ్చరిస్తూ జాతీయ రహదారులపై జరిగే హిట్ అండ్ రన్ కేసులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తాయని గుర్తు చేశారు. 2025 సెప్టెంబరు నెలలో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో మొత్తం 63 రోడ్డు ప్రమాదాలు సంభవించగా, వాటిలో 32 మరణాలు, 47 మంది గాయాలపాలయ్యారని, అత్యధికంగా జాతీయ రహదారులపై 20, రాష్ట్ర రహదారులు 5, ఇతర రహదారులపై 7 మరణాలు సంభవించినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. అదనపు ఎస్పి వీవీ నాయుడు, జిల్లా రవాణా అధికారి ఎన్ యు ఎన్ ఎస్ శ్రీనివాస్, జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, మచిలీపట్నం నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, రహదారులు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లోకేశ్వరరావు పాల్గొన్నారు.

పూజ సామాగ్రి విక్రయానికి బహిరంగ వేలం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ శ్రీలంకమ్మ అమ్మవారి ఆలయంలో ఒక్క సంవత్సర కాలం పాటు పూజా సామాగ్రి ఆముకునేందుకు బహిరంగ వేలం నిర్వహించారు. శుక్రవారం ఆలయం వద్ద ఆలయ కార్యనిర్వాహణ అధికారి యార్లగడ్డ వాసు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముగ్గురు వేలంపాటలో పాల్గొనగా ఒక్కొక్కరు 25వేల చొప్పున ధరావతు చెల్లించి పాటలో పాల్గొన్నారు. గత ఏడాది కంటే రూ 7500 ఎక్కువ మొత్తానికి ఉప్పల కనకదుర్గ పాటను కైవసం చేసుకుంది. గతంలో రూ రెండు లక్షల 90 వేల రూపాయలకు పాట పాడుకోగా ఈ ఏడాది రెండు లక్షల 97 వేల 500 రూపాయలకు పాట వెళ్లడంతో గతం కంటే 7500 ఎక్కువ పెరగడంతో అమ్మవారి ఆలయానికి ఆదాయం పెరిగినట్లు అయింది. ఇది ఈనెల 20వ తేదీ నుండి 2026వ సంవత్సరం అక్టోబర్ 19 వరకు పూజా సామాగ్రి అమ్ముకునే అవకాశం ఉంటుందని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన సూపర్ జిఎస్టి వలన సామాన్యులలో కొనుగోలు శక్తి పెరిగిందని ఎంపీడీవో రవికాంత్ అన్నారు. శుక్రవారం ఆయన తన సిబ్బందితో కలిసి మండలంలోని పలు దుకాణాల్లో జిఎస్టి అమలు తీరును పరిశీలించారు. సూపర్ జీఎస్టీ అమలు జరగడం వలన ఉన్నత వర్గాలతో పాటు సామాన్యులు సైతం హర్షం ప్రకటిస్తున్నారని రవికాంత్ అన్నారు. ప్రతి ఒక్క వ్యాపారస్తుడు ప్రభుత్వ ప్రకటించిన సూపర్ జిఎస్టి అమలు జరిపి విక్రయాలు జరపాలని వ్యాపారులకు సూచించారు. నార్త్ వల్లూరు, సౌతవల్లూరు సచివాలయాల ఎమ్మెస్ కేలు ఎం విజయలక్ష్మి, ఏ దుర్గ భవాని,మహమ్మద్ కమల్ బాషా, వల్లూరు సుదర్శన్ రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** జీఎస్టీ తగ్గింపు ఫలాలు ప్రతిఒక్కరికి అందాలని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు సూచించారు. కష్ణాజిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కోర్టు సెంటర్ నుండి ఇండోర్ స్టేడియం వరకు జీఎస్టీ తగ్గింపు పై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని ఇచ్చేలా క్రీడ వస్తువులపై 12 శాతంగా ఉన్న జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించారన్నారు. గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, పి. వి. ఫణి కుమార్ పాల్గొన్నారు**ప్రజాశక్తి మొవ్వ :** మొవ్వ మండలంలోని కూచిపూడి శ్రీ సిద్దేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హై స్కూల్లో కూచిపూడి సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ఆట వస్తువులపై అమలులో పెట్టిన సరళీకత పన్ను విధానంపై అవగాహన కల్పించారు. వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ ఉమామహేశ్వరరావు, హెచ్ఎం అమ్మిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి, సైన్స్ టీచర్ జె కవిత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడలో టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు గోకవరపు సునీల్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజుల ఆధ్వర్యంలో పట్టణంలో పలు ప్రాంతాలలో జిఎస్‌టిపై అవగాహన కల్పించారు. టిడిపి నాయకలు చేకూరు జగన్మోహన్రావు, లింగం ప్రసాద్, పెద్దు వీరభద్రయ్య, సాంబయ్య, మోజేష్, శ్రీనివాసరావు, దేవేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

సిజెఐపై దాడికి నిరసనలు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్‌పై జరిగిన దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ నాయకులు మందా వేణు, ఆ సంఘం ఆధ్వర్యంలో జరిగిన పంచాయతీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, డిప్యూటీ తహసీల్దార్ దుర్గాభవానికి వినతిపత్రం అందజేశారు. గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే ఉంగుటూరు మండలం లో తహసీల్దార్ విమలాకుమారికి ఉంగుటూరు సర్పంచ్ కాటూరి వరప్రసాద్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటిమిల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ నుండి బంటుమిల్లి తహసిల్దార్ ఆఫీస్ వరకు ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమానికి బంటుమిల్లి సిపిఎం మద్దతు తెలిపింది. మండల కార్యదర్శి మాజీ టి శివ శ్రీనివాసరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు అజయ్ ఘోష్, వంగల రాజు, పెడన నియోజవర్గ అధికార ప్రతినిధి మునిపల్లి సుధాకర్, ఎంఆర్పిఎస్ అధ్యక్షులు పరిసిపోగు రవికిరణ్, గంద్రపు రాహుల్ కాంత్,రాయి తుల రవికుమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** సిజెఐపై జరిగిన దాడి నిరసిస్తూ శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి అనంతరం డిటి శ్రీలతకు వినతిపత్రం అందజేశారు. నేతలు కొక్కిలిగడ్డ, నవీన్ కొడాలి ఏలియా, కొల్లూరు సురేంద్ర, కొక్కిలిగడ్డ రమేష్, మట్టా శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-పామర్రు :** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయ్ మీద దాడి అమానుషమని దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో డిటి గోపాల్ రావుకు వినతి పత్రం అందించారు. దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్ష పడేలా చేయాలని ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్య తీసుకోవాలని తమ వినతి పత్రంలో కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పి దినేష్ బాబు, నియోజకవర్గ అధ్యక్షుడు భాను, మహాజన సోషలిస్ట్ పార్టీ కష్ణా జిల్లా అధ్యక్షుడు ఎస్ జయరాజ్, పామర్రు మండల అధ్యక్షుడు జువ్వనపూడి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో...

చల్లపల్లిలో...

రక్తదాన శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఏ.పి. వాలంటరీ బ్లడ్ సెంటర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో రక్తాదాన శిబిరానికి దాతలు ముందుకు వచ్చి రక్తాన్ని అందించడం గొప్ప విషయమని ఐఎంఎ గుడివాడ శాఖ అధ్యక్షులు డా|| మాగంటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐఎంఎ (డాక్టర్ పొట్లూరి గంగాధరరావు) హాల్ రక్తాదాన శిబిరం క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును డా|| మాగంటి శ్రీనివాస్ ప్రారం భించి, మాట్లాడుతూ రక్తం అందించడం అంటే మరొకరి ప్రాణం పోయడమేన్నారు. ఈ క్యాంపు కార్యక్రమంలో రక్తదానం చేసిన ఐఎంఎ వైద్యులు మాగంటి శ్రీనివాస్, పొనుకొల్లు శ్రీనివాస్, దేవరపల్లి సూరజ్, ఉండవల్లి సురేష్ బాబు, పొట్లూరి వంశీకష్ణ, వికెఆర్, విఎన్‌బి విద్యార్థులు పాల్గొన్నారు.

పాలాభిషేకం చేస్తున్న టిడిపి నాయకులు

లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-అవనిగడ్డ : విశాఖ నగరానికి గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు కృషి చేసిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి అవనిగడ్డలోని రాజీవ్ సెంటర్లో టిడిపి నాయకులు శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నం నగరానికి గూగుల్ సంస్థ భారీ పెట్టుబడితో డేటా సెంటర్ ని ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం రాష్ట్రానికి ఒక చరిత్రాత్మక పరిణామం అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అభివృద్ధికి ఇది గేమ్ చేంజర్ గా మారనున్నదని, ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్యారంగాలు మెరుగుపడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వ రరావు, పర్చూ రీ దుర్గాప్రసాద్, బండే రాఘవ, మండలి రామ్మోహన్రావు, మేడికొండ విజయ్, ఘంటసాల రాజమోహన్రావు, దాసినేని శ్రీనివాసరావు, అడపా శ్రీనివాసరావు, కంచర్ల ఆనంద్, పాల్గొన్నారు.

విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ రాజేంద్రనగర్‌లోని జీవి పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాలులో ధనేకుల ఇంజనీరింగ్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆది అంకితకు 60 వేల రూపాయల విలువ కలిగిన ల్యాప్‌ట్యాప్‌ను రోటరీ సభ్యుల ఆర్థిక సహాయంతో శుక్రవారం అందచేశారు. అలాగే గాయత్రీ గోశాలలో ఆవుల వెంకట నాగ మారుతి కుమార్ వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో ఆవులకు దాణాను అందజేశారు. రోటరీ అధ్యక్షులు యలమంచిలి నాగేశ్వరరావు, కార్యదర్శి గుళ్లపల్లి కిరణ్ బాబు, పూర్వ అధ్యక్షులు యలమంచిలి రెడ్డయ్య చౌదరి, టిఎన్ రాజశేఖర్, అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి రమణమూర్తి పాల్గొన్నారు.

జర్నలిస్టుల నిరసన

ప్రజాశక్తి-ఉయ్యూరు : నేటి సమాజంలో మీడియా స్వేచ్ఛను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ప్రజాసంఘాల నాయకులు అభిప్రాయ వ్యక్తం చేశారు. ఇటీవల సాక్షి పత్రిక ఛానల్ పై జరుగుతున్న వరుస దాడులను, నిరసిస్తూ శుక్రవారం ఉయ్యూరు ఆర్డిఓ కార్యాలయం ఎదుట ప్రజాసంఘాల ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. యుఎఫ్ఆర్‌టిఐ రాష్ట్ర కో కన్వీనర్ జంపాన శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి కష్ణాజిల్లా కన్వీనర్ బేతపూడి జోగేశ్వరరావు, దళిత ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పెనుమాల నాగ కుమార్, ఉయ్యూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సోలే సురేష్, కౌన్సిలర్ గోన మదన్, ఏపిడబ్ల్యూజేఎఫ్ ఫెడరేషన్ జిల్లా నాయకులు దేవరపల్లి అజయ్ కుమార్, జర్నలిస్టులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అవనిగడ్డలో శుక్రవారం మూతికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. అవనిగడ్డ ప్రెస్ క్లబ్ వద్ద నుండి డిఎస్‌పి కార్యాలయం వరకు నిరసన తెలిపి డిఎస్పి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులు పుట్టి శ్రీనివాసరావు, సింహాద్రి కృష్ణ ప్రసాద్, అప్పికట్ల శ్రీనివాసరావు తోపాటు ప్రజా సంఘాల నాయకులు జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సముద్రాల అంబేద్కర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోవ గోవర్ధన్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులు ఆత్మనూన్యత భావాన్ని విడనాడి, జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ప్రతిబంధకాలను అధిగమించి, ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఉత్తమ విద్యనందించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ఉదయం గుణదల గంగిరెద్దుల దిబ్బలో గల సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. తొలిత గంగిరెద్దుల దిబ్బలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గహాన్ని తనిఖీ చేశారు. 128 మంది ఇంటర్, పీజి విద్యార్థులకు గాను 114 మంది విద్యార్థులు హాజరయ్యారు. మెను ప్రకారం పెసరపప్పుపొంగలి, పుట్నాల చెట్నీ, కోడిగుడ్డు, మిల్లెట్ చిక్కీ, విద్యార్థులకు అందించే తీరును పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గహాన్ని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో వసతి పొంది విద్యనభ్యశించే విద్యార్థులు ఆత్మనూన్యత భావాన్ని విడనాడాలన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఎదురయ్యే ప్రతిబంధకాలను

అధిగమించాలని అప్పుడే అనుకున్న ఫలితాలు సాధించగలుగుతామన్నారు. విద్యార్థులకు స్టార్టప్, స్కిల్ డవలప్‌మెంట్ గురించి వివరించి వినూత్నంగా ఆలోచించేలా చర్యలు తీసుకోవాలని, ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ హబ్‌ను విద్యార్థులకు సందర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ వసతి గృహ తనిఖీలలో వెనకబడిన తరగతుల వసతి గృహ సంక్షేమ అధికారిణి ఎ. విజయదుర్గ, సిబ్బంది ఎం. రాజశేఖర్, రెహమాన్, పి. రాజశేఖర్, సాంఘిక సంక్షేమ వసతి గహ సంక్షేమ అధికారిణి ఎ.వనజా రమణి, సిబ్బంది ఎం.సమాదానం, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

కల్తీ మద్యం కేసులో విచారణ వేగవంతం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఎఎన్‌ఆర్ కల్తీ మద్యం కేసులో విచారణను ఎక్సైజ్ శాఖ అధికారులు వేగం పెంచారు. కల్తీ మద్యం పట్టుబడిన గోడౌన్ పరిసరాల సిసి ఫుటేజ్‌లను పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నంలోని స్వర్ణ థియేటర్లోనూ, వెంకట సాయి ఏజన్సీలోను ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు చేశారు. వెంకట సాయి ఏజన్సీ నిర్వాహకుడు దేవబత్తుల నాగబాబును అధికారులు విచారణకు తీసుకెళ్లారు. ఫినాయిల్, యాసిడ్, ఆర్‌పిక్ వంటి వాటితో పాటు బాత్రూమ్ సంబంధించి నాగబాబు లిక్విడ్ వ్యాపారం చేస్తున్నారు. కల్తీ లిక్కర్ నిందితుడు అద్దేపల్లి జనార్ధన్‌కు దేవబత్తుల నాగబాబు స్నేహితుడంటూ స్థానికంగా ప్రచారం జరుగుతోంది. అధికారులు చిత్తశుద్ధితో విచారణ నిర్వహించి నిజమైన దోషులను శిక్షించాలని కోరుతున్నారు.

రైతుల నుండి పత్తి కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి- నందిగామ : పత్తికి కింటాకు రూ.10050 ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం నందిగామ రైతు సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిబంధనలు సడలించి పత్తిని కొనుగోలు చేయాలని, సిసిఐ కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కష్టాల్లో ఉన్న పత్తి రైతులను ఆదుకోవాలని, రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో కౌలు సంఘం నాయకులు గుమ్మడ్ల ఏండుకోండలు, రైతు సంఘం నాయకులు రాయుడు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రైమ్ గోల్డ్ హబ్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పేద, మధ్య తరగతి ప్రజలు బంగారు ఆభరణాల తాకట్టు కష్టాల నుండి ఆదుకునేందుకు ప్రైమ్ గోల్డ్ హబ్బు ఏర్పాటు చేయడం సంతోషకరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సెంట్రల్ ఎమ్మెల్యే

బోండా ఉమా తెలిపారు. నగరంలోని ప్రైమ్ గోల్డ్ హబ్‌ను మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే బోండా ఉమా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన బంగారం విడిపించుకోలేని మధ్యతరగతి కుటుంబాలకు ఉపశమనం కలిగేలా ఈ సంస్థ కొత్త సేవలను ప్రారంభించడం ఎంతో అభినందనీయమని అన్నారు. తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆ రోజు బంగారం మార్కెట్ విలువ ప్రకారం మిగతా సోమ్ము తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. సెకండ్‌హ్యాండ్ గోల్డ్‌ను పారదర్శకంగా విక్రయిస్తారని తెలిపారు. ఈ విధానం ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చడమే కాకుండా, విలువైన బంగారం మరలా వినియోగంలోకి రావడానికి దోహదపడు తుందన్నారు. సంస్థ నిర్వాహకులు సంగంరెడ్డి శివప్రసాద్, సంగంరెడ్డి లలితా అనూష మాట్లాడుతూ తమ సేవలను వినియోగదారులకు మరింత చేరువ చేయాలన్న లక్ష్యంతో కొత్త బ్రాంచ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

సిద్ధార్థలో ఘనంగా సంస్కృతికోత్సవ్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : విద్యార్థిదశ మానవ జీవితాన్ని మలుపు తిప్పుతుందని, అన్ని దశల్లో తామేంటో నిరూపించుకోవాలని ప్రముఖ సినీ దర్శకులు వి.ఎన్.ఆదిత్య అన్నారు. సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్వర్ణోత్సవ సంవత్సర కార్యక్రమాన్ని పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అంతర్రాష్ట్ర సాంస్కృతిక పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ తాను సిద్ధార్థ పూర్వ విద్యార్థినని తెలిపారు. అపజయాలకు కుంగిపోని మానసిక సంసిద్ధత, ప్రశాంతత సిద్ధార్థ కళాశాల తనకు నేర్పిందని తెలిపారు. కళాశాల కన్వీనర్ నిమ్మగడ్డ లలిత ప్రసాద్ మాట్లాడుతూ.. మనం ధరించే వస్తువులు ఏ దేశానికి చెందినవైనా భారతీయతను విద్యార్థి మరువరాదన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ మాట్లాడుతూ.. సిద్ధార్థ అకాడమీ ఉన్నత విద్యకు ఊతమిస్తోందన్నారు. ఈ సందర్భంగా సినీ దర్శకులు ఆదిత్యను ఘనంగా సత్కరించారు. అంతర్రాష్ట్ర పోటీలను కర్ణాటక గాత్రం సోలో, శాస్త్రీయ వాద్యం, బందగానం, జానపద గేయాలాపన, ఫోక్ గ్రూప్ డాన్స్, శాస్త్రీయనత్యం, స్కిట్, మైమ్, మిమిక్రీ విభాగాల్లో నిర్వహించగా 63 రాష్ట్ర, రాష్ట్రేతర కళాశాలల నుంచి 1280 మంది విద్యార్థులు 9 అంశాల్లో పాల్గొన్నారు. మొత్తం 1 లక్షా 57 వేల రూపాయల నగదు బహుమతులను ఈ పోటీల్లో విజేతలకు అందచేశారు.

మార్కెట్లోకి శామ్‌సంగ్ స్మార్ట్ విండ్ ఫ్రీ క్యాసెట్ ఎసిలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, తన తాజా మేడ్ ఇన్ ఇండియా స్మార్ట్ విండ్ ఫ్రీ క్యాసెట్ ఎయిర్ కండిషనర్లను విడుదల చేస్తున్నట్లు సంస్థ మార్కెటింగ్ ఇన్‌ఛార్జ్ యు.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త లైనప్ తెలివైన కనెక్టివిటీ, పర్యావరణ అనుకూల డిజైన్, ప్రీమియం సౌకర్యాన్ని మిళితం చేసి, వాణిజ్య, నివాస శీతలీకరణ పరిష్కారాల భవిష్యత్తును మెరుగుపరుస్తుందని తెలిపారు. పర్యావరణ అనుకూలమైన ఆర్32 రిఫ్రిజెరాంట్ వాడకం స్థిరత్వం పట్ల సామ్‌సంగ్ నిబద్ధతను మరింత ధవీకరిస్తుందన్నారు. వివరాలకు సమీపంలోపి శామ్‌సంగ్ స్టోర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

వరదల సమయంలో జాగ్రత్తలపై మాక్ డ్రిల్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : కృష్ణా నదికి అకస్మాత్తుగా వరదలు సంభవించిన సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, తీసుకోవలసిన చర్యలపై గొల్లపూడి కృష్ణానది ఒడ్డున మాక్ డ్రిల్ నిర్వహించారు. రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థ, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ సంయుక్త నిర్వహణలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో వరదల సమయంలో తీసుకోవాల్సిన తక్షణ చర్యలతోపాటు వరద ప్రవాహంలో కొట్టుకుపోతున్న వారిని ఏ విధంగా రక్షించాలి, ఒడ్డుకు వచ్చిన వారి ప్రాణాలను ఏవిధంగా కాపాడాలి వంటి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నీట మునిగిన వ్యక్తులను ఒడ్డుకు తీసుకొచ్చిన అనంతరం వారికి సిపిఆర్ ఏ విధంగా నిర్వహించాలి వంటి అంశాలను వైద్యశాఖ అధికారులు వివరించారు. వరదల సమయంలో లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు, బాధితుల పిల్లలకు విద్యను అందించటం మొదలగు కార్యక్రమాల పట్ల అవగాహన

కల్పించారు. కార్యక్రమంలో విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి కావూరి చైతన్య, విజయవాడ రూరల్ తహశీల్దార్ బి సుగుణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బక్క విగ్గిన్స్, జిల్లా వైద్యాధికారి సుహాసిని, పశు వర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవి శంకరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి మృతి

ప్రజాశక్తి-విజయవాడ :

విజయవాడ సర్కిల్-2 పరిధిలోని గాంధీనగర్ వాటర్ సప్లై అండ్ డ్రైయినేజి సెక్షన్ వర్క్ ఇన్‌స్పెక్టర్, మునిసిపల్ ఎంప్లాయిస్ కో-ఆప్‌రేటివ్ సొసైటీ డైరెక్టర్ గుంటక ప్రభాకర్‌రెడ్డి (59) శుక్రవారం లివర్ సంబంధిత సమస్యతో హైదరాబాద్‌లోని ఒక ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు. భవానీపురం నేతాజీ స్కూల్ సమీపంలో నివాసముంటున్న ప్రభాకర్‌రెడ్డికి భార్య

నాగమల్లేశ్వరి, కుమారులు హరీష్, రాకేష్ ఉన్నారు. కుమారులిద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పని చేస్తున్నారు. ప్రభాకర్‌రెడ్డి మృతి వార్త తెలిసిన వెంటనే తోటి ఉద్యోగులు, సొసైటీ డైరెక్టర్లు, సిఐటియు నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. 1996 నుంచి సర్కిల్-2 పరిధిలో ప్రభాకర్‌రెడ్డి పని చేస్తున్నారు. 1986 ప్రాంతంలో విఎంసిలో ఉద్యోగంలో చేరారు. మునిసిపల్ ఎంప్లాయిస్ కో-ఆప్‌రేటివ్ సొసైటీ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. ఉద్యోగ, కార్మికుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారానికి, మునిసిపల్ కో-ఆప్‌రేటివ్ బ్యాంక్ అభివృద్ధికి సొసైటీ పాలకవర్గంలో డైరెక్టర్‌గా ప్రభాకర్‌రెడ్డి ఎంతో కృషి చేశారని బ్యాంక్ పాలకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు జి అజయ్‌కుమార్, టి బ్రహ్మారెడ్డి, డైరెక్టర్లు తెలిపారు. ప్రభాకర్‌రెడ్డి మృతి పట్ల సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు, ఆ పార్టీ మాజీ ఫ్లోర్‌లీడర్ జి ఆదిలక్ష్మి, నాయకులు గాదె సుబ్బారెడ్డి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సిఐటియు పశ్చిమ సిటీ కార్యదర్శి ఇవి నారాయణ, సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎంవి సుధాకర్, కె దుర్గారావు, ఇతర నాయకులు ప్రభాకర్‌రెడ్డి మృతికి సంతాపం తెలితిపారు.

నిధులు మంజూరుకు వినతి

ప్రజాశక్తి-వత్సవాయి : గుమ్మడిదూరు గ్రామంలో గ్రామంలో వ్యవసాయ సహకార పరిమితి సంఘం భావన చుట్టూ ప్రహరీ గోడ, ఎరువులు బస్తాలు భద్రపరచుకోవటానికి గోడౌన్‌లు, ఇతర అభివద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరుతూ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టు రఘురాంకు గుమ్మడి దూరి సొసైటీ అధ్యక్షులు పొందూరి శ్రీనివాసరావు వినతి పత్రం అందజేశారు. సొసైటీ మిగులు బడ్జెట్ ద్వారా పనులు నిర్వహణకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో మునగ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గూగుల్ డేటా సెంటర్ రావటం హర్షణీయం

శాప్ చైర్మన్ రవి నాయుడు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విశాఖ పట్నంలో గూగుల్ డేటా సెంటర్ రావటం ఆంధ్రప్రదేశ్‌కు సువర్ణ అధ్యాయమని శాప్ చైర్మన్ రవినాయుడు అన్నారు. విజయవాడలోని శాప్ కార్యాలయం నందు శాప్ చైర్మన్ రవి నాయుడు శు

క్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమల ప్రవాహం మొదలు అయ్యిందన్నారు. పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే పెట్టుబడి పెడతాం అనే పరిస్థితి ప్రస్తుతం నెలకొందన్నారు. కేంద్రం సహకారంతో నారా లోకేష్, కృషితో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ఎప్పటికప్పుడు పరిశ్రామికవేత్తల వద్దకు వెళ్లి పరిశ్రమల కల్పన కు నారా లోకేష్, కషి చేస్తున్నారన్నారు. గతం లో హైదరాబాద్ వేదికగా చంద్రబాబు పరిశ్రమ పెద్దలకు ఆనాడు ఎలా సహకరించారో అలాంటి సహకారం ఇప్పుడు ఉంటుందని పారిశ్రామికవేత్తలు విశ్వసిస్తున్నారన్నారు.రాష్ట్రం కు పెట్టుబడు లు వస్తేనే అభివద్ధి జరుగుతుందని చంద్రబాబు, పవన్, లోకేష్, భావిస్తున్నారన్నారు.విశాఖ లో గూగుల్ పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం జరిగిందనీ, ఒకప్పుడు ఐటీ అంటే హైదరాబాద్, చెన్నై , బెంగళూరు గుర్తుకు వచ్చేవివని, రానున్న రోజుల్లో వైజాగ్ గా ఐటీ హబ్ గా నిలుస్తుందన్నారు...